జాతీయ తెలుగు దినపత్రిక

# తెహల్కా

ప్రతి వార్త సంచలనం

హైదరాబాద్, విజయవాడ | శనివారం | 04-04-2026 | పేజీలు : 6






# 2047 నాటికి తెలంగాణను టెక్స్‌టైల్ రాజధానిగా మారుస్తాం


- టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడిదారులకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం హామీ
- తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచమంతా ధరించేలా చేస్తామన్న రేవంత్
- సినిమా పరిశ్రమ అవసరాలను స్థానికంగా తీర్చేలా ప్రోత్సాహం
- నాణ్యమైన పత్తి, మానవ వనరులు రాష్ట్రానికి ప్రధాన బలమని వెల్లడి



2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాకు టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఏషియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ 2026లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచంలోని ప్రతి దేశంలో ప్రజలు ధరించేలా చేయాలన్నదే తన ఆశయమని అన్నారు.టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు. పెట్టుబడిదారులకు అవసరమైన భూమి, విద్యుత్, నీరు, రాయితీలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అనుమతులు కూడా వేగంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. "మీకు విజన్ ఉంటే, మీకు సరైన భాగస్వాములం మేమే. కలిసికట్టుగా ప్రపంచాన్ని మార్చగల టెక్స్‌టైల్ వ్యవస్థను నిర్మిద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణ వస్త్రాలకు ఘనమైన చరిత్ర ఉందని, పోచంపల్లి ఇక్కత్, గద్వాల చీరల నుంచి వరంగల్ దర్రీల వరకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని సీఎం గుర్తు చేశారు. దేశంలోనే అత్యధికంగా నాణ్యమైన పత్తిని ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని తెలిపారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అందుబాటులో ఉందని వివరించారు. హైదరాబాద్ ఫిల్మ్ ప్రొడక్షన్‌కు హబ్‌గా మారుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలు ఏర్పాటు చేస్తున్నాయని

మిగతా 2లో



## 'ఒక్కో గిరిజన కుటుంబానికి ఆవు, గేదె ఇస్తాం'

- అసోం ఓటర్లకు అమిత్ షా హామీలు
- ఏప్రిల్ 9న అసోం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్
- ఈ క్రమంలో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు

అసోంలో వరుసగా మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులను అరికడుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. అలాగే చొరబాటుదారులను అసోం నుంచి వెనక్కి పంపుతుందని వెల్లడించారు. గిరిజన వర్గాల అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఒక పెద్ద డెయిరీని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి గిరిజన కుటుంబానికి ఒక ఆవు, ఒక గేదెను ఇస్తుందని స్పష్టం చేశారు. అసోంను కాంగ్రెస్ పార్టీ చొరబాటుదారులకు అడ్డాగా మార్చిందని ఆరోపించారు. ఈ మేరకు అసోంలోని గోల్పారాలో జరిగిన బహిరంగ సభలో అమిత్ షా వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్ అసోంను చొరబాటుదారులకు కేంద్రంగా మార్చింది. వారి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గిరిజన ప్రాంతాల్లోకి కూడా చొరబాటుదారులు వస్తారు. వరుసగా మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన

మిగతా 2లో

## ఒక్క వైసీపీ తప్ప అమరావతికి దేశమంతా మద్దతు ఇచ్చింది



- అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదం
- వైసీపీ మినహా అన్ని పార్టీలు బిల్లుకు మద్దతు ఇచ్చాయని తెలిపిన చంద్రబాబు
- సహకరించిన ప్రధాని మోదీ, అమిత్ షాకు కృతజ్ఞతలు
- ఇకపై అమరావతిని ఎవరూ ఏమీ చేయలేరని స్పష్టం చేసిన సీఎం

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత లభించడం చరిత్రాత్మకమని, ఇది ఐదు కోట్ల ఆంధ్రుల విజయమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. ఈ సందర్భంగా ఉండవల్లిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర విభజన నుంచి నేటి వరకు జరిగిన పరిణామాలను వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. 2024 జూన్ 2 నుంచి అమరావతి శాశ్వత

మిగతా 2లో

## ఫీజు నియంత్రణ చట్టం తేకపోతే ఉద్యమం తప్పదు: కవిత

- ప్రైవేట్ స్కూళ్లు ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నాయని కవిత మండిపాటు
- ఫీజు నియంత్రణ అంశాన్ని అసెంబ్లీలో సీఎం విస్మరించారని విమర్శ
- ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే పాఠశాలల ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరిక



తెలంగాణలో ఫీజు పెంపుతో ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థుల తల్లితండ్రులను దోపిడీ చేస్తున్నాయని, వెంటనే ఫీజు నియంత్రణ చట్టం తేవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. చట్టం రూపకల్పనకు అసెంబ్లీ సెషన్ నిర్వహించి బిల్లు పాస్ చేయాలని డిమాండ్ చేశారు. ఏటా 8 శాతానికి మించి ఫీజు పెంచటాన్ని ప్రభుత్వం నిరోధించాలని విజ్ఞప్తి చేశారు. ఫీజు పెంపును బీఆర్ఎస్ ప్రోత్సహించిందని, పట్టించుకోకపోతే బీఆర్ఎస్ గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో శుక్రవారం కవిత మీడియాతో మాట్లాడారు. ఒకేసారి 30-40 శాతం ఫీజులు పెంచి తల్లితండ్రులను ఆగం

మిగతా 2లో

## హర్మూజ్ జలసంధి సంక్షోభం- నావికులను కోల్పోయిన ఏకైక దేశం భారత్

- హర్మూజ్ జలసంధి పునరుద్ధరణపై 60కిపైగా దేశాల సమావేశంలో భారత్ కీలక పాత్ర
- ముగ్గురు భారతీయ నావికుల మృతి, ఒకరికి గాయాలు
- ఇంధన భద్రతపై ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరిక



2లో



2లో

## నా మౌనాన్ని ఓటమిగా భావించొద్దు

- పార్లమెంటులో ప్రజా సమస్యలను లేవనెత్తడం నేరమా?: రాఘవ్ చద్దా


## బీఆర్ఎస్ క్లోజ్... ఆ పార్టీ రోడ్డున పడింది

- పీసీసీ మహేశ్ గౌడ్



తెలంగాణలో బీఆర్ఎస్ తన ఉనికిని కోల్పోయిందని, బీజేపీకి ఇక్కడ స్థానం లేదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు కాంగ్రెస్‌నే నమ్ముతున్నారని, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పతనం ప్రారంభమైందని మహేశ్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత సొంతంగా వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్

మిగతా 2లో



## ట్రంప్ సంచలన నిర్ణయం.. విదేశీ మందులపై 100 శాతం సుంకం..

2లో

- విదేశీ పేటెంట్ మందులపై 100 శాతం వరకు సుంకాలు విధిస్తూ ట్రంప్ కీలక ఆదేశాలు
- దేశీయ భద్రత, సరఫరా వ్యవస్థ సమస్యలే ఈ నిర్ణయానికి కారణమన్న వైట్‌హౌస్
- ప్రస్తుతానికి జెనరిక్, బయోసిమిలర్ ఔషధాలకు మినహాయింపు

తెహెల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం



# 2047 నాటికి తెలంగాణను టెక్స్‌టైల్ రాజధానిగా మారుస్తాం



సీఎం అన్నారు. బాలీవుడ్‌తో పాటు ఇప్పుడు హాలీవుడ్ కూడా హైదరాబాద్ వైపు చూస్తోందని, సినిమా పరిశ్రమ ఫ్యాషన్ అవసరాలను స్థానికంగానే తీర్చేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తామని, యువతకు, ముఖ్యంగా మహిళలకు నైపుణ్య శిక్షణ ఇస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**ప్రజల డీఎన్ఏలోనే ఉంది :** నాణ్యమైన వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదని చేనేతలకు జీవితమని చెప్పారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్-2026లో మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మలతో కలిసి సీఎం పాల్గొన్నారు. టెక్స్‌టైల్స్ అనేది రాష్ట్ర ప్రజల డీఎన్ఏలోనే ఉందన్న సీఎం అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని వెల్లడించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మారడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతామని ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందన్నారు.

**అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులు :** చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దఎత్తున సహకరిస్తోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల చెప్పారు. చేనేతలకు తమ ప్రభుత్వం చేతినిండా పని కల్పిస్తోందని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులను తెలంగాణ నేతన్నలు ఉత్పత్తి చేస్తున్నారని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్లోబల్ ఫ్యాషన్ కారిడార్లు నిర్మిస్తున్నట్టు చెప్పుకొచ్చారు.

**తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కావాలి :** తాము ప్రపంచస్థాయి ఫ్యాషన్ కారిడార్లు, సర్క్యులర్ హబ్స్‌ను నిర్మిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఎంత ఉత్పత్తి చేస్తామని అడగొద్దని ఎంత నాణ్యతతో వస్త్రాలు తయారు చేస్తామో చూడాలన్నారు. ఇక్కడ ఒక ఎకో సిస్టమ్‌ను నిర్మిస్తున్నామన్న ఆయన మేడ్ ఇన్ తెలంగాణ అనేది కేవలం లేబుల్ మాత్రమే కాదు అది విశ్వసనీయతకు, నైతిక శ్రమకు భరోసా అని చెప్పారు. చేనేత పరిశ్రమ ఆత్మ దెబ్బతినకుండా తమ ఆర్థిక వ్యవస్థలను వృద్ధి చేసుకోగలమనే భరోసాకు అది ఒక ప్రతీక అని అన్నారు. పర్యావరణ పరిరక్షణే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యతన్న సీఎం తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

"మా డీఎన్ఏలోనే టెక్స్‌టైల్స్ ఉందని తెలంగాణ ప్రజలు గర్వంగా చెప్పుకోవచ్చు. పోచంపల్లి ఇక్కత్ నుంచి గద్వాల చీరల వరకు, వరంగల్ దురీస్ నుంచి నారాయణపేట చీరల వరకు ప్రసిద్ధి. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు చేనేతలకు జీవితమది. 2047 నాటికి దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. మా దగ్గర అత్యుత్తమ మానవ వనరులు ఉన్నాయి. మనందరం కలిసికట్టుగా ప్రపంచానికే గేమ్ ఛేంజర్‌గా నిలిచే సమగ్ర వస్త్ర పర్యావరణ వ్యవస్థను సృష్టించగలం"

# ఫీజు నియంత్రణ చట్టం తేకపోతే ఉద్యమం తప్పదు: కవిత

చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ లో తెలంగాణ వారికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నారాయణ, చైతన్య స్కూల్స్ లో ఫుడ్ సేఫ్టీ, టీచర్ల పీఎఫ్ వంటి అంశాలపై రైడ్స్ చేయాలని చెప్పారు. ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తేకపోతే జాగృతి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో మొత్తం 39, 641 స్కూల్స్ ఉంటే అందులో దాదాపు 62 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీటిలో 27, 581 ప్రభుత్వ పాఠశాలలుంటే 12, 061 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వం పాఠశాలల్లో 24 లక్షల మంది చదువుతుంటే 38 లక్షల మంది ప్రైవేట్ లో చదువుతున్నారు. ప్రైవేట్ లో మళ్లీ 350 స్కూల్స్ స్పెషలైజ్డ్ గా ఉన్నాయి. వాటిల్లో 3 లక్షల మంది చదువుతున్నారు. నారాయణ, చైతన్య వంటి 1200 కార్పొరేట్ స్కూల్స్ ఉన్నాయి. వాటిల్లో 5 లక్షల మంది చదువుతున్నారు. మిగతా స్కూల్స్ లో మిగిలిన విద్యార్థులు చదువుతున్నారు. 236 బడ్జెట్ స్కూల్స్ ఉంటే వాటిలో 30 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం 42 వేలు ఇస్తుంది. ఇది మన రాష్ట్రంలోని స్కూల్ విద్యకు సంబంధించిన స్వరూపం అని కవిత వెల్లడించారు.

**ఒకేసారి 60 శాతం కట్టాలంటూ ఒత్తిడి..**

ఐతే ఏప్రిల్ కూడా రాకముందే ప్రైవేట్ స్కూల్స్ 25 నుంచి 30 శాతం ఫీజులు పెంచుతున్నాయి. లక్ష రూపాయలు ఫీజు ఉంటే ఇప్పుడు మరో 30 వేలు భారం కానుంది. దీనిపై హైదరాబాద్ లో చాలా స్కూల్స్ వద్ద పేరెంట్స్ ధర్నాలు చేస్తున్నారు. ఒకేసారి 60 శాతం ఫీజు కట్టాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ముడేళ్లైనా ఫీజు నియంత్రణ జరగకపోవటం సిగ్గుచేటని ఆమె ఫైరయ్యారు.

**తల్లిదండ్రులకు జీతాలు పెరగవు..**

మొన్నటి విద్యా కమిషన్ రిపోర్ట్ చెత్తగా ఉన్నప్పటికీ అందులో ఒక పాయింట్ బాగుంది. ఏటా ఫీజును 7 నుంచి 8 శాతం పెంచుకోవచ్చని సూచించారు. కనీసం దాన్ని ప్రభుత్వం అమలు చేయాలి. 8 శాతం కన్నా ఎక్కువ ఫీజు పెంచితే కఠిన చర్యలు ఉండాలి. ఒకేసారి 30 నుంచి 40 శాతం పెంపు అంటే పేద, మధ్య తరగతి వాళ్లకు కష్టమవుతుంది. మీరు ఫీజులు పెంచిన విధంగా పిల్లల తల్లితండ్రులకు జీతాలు పెరగవు. ఫీజులు పెంచినప్పటికీ నారాయణ, చైతన్య లాంటి స్కూల్స్ లో టీచర్లకు జీతాలు పెంచరు. పీఎఫ్ కూడా ఇవ్వటం లేదు. ప్రైవేట్ టీచర్ల జీవితాలు దుర్భరంగా ఉన్నాయి. మేము డిమాండ్ చేస్తేనే ఫుడ్ సెక్యూరిటీ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశారు. నారాయణ, చైతన్య వంటి స్కూల్స్ లో ఒకే దగ్గర పదివేల మందికి ఫుడ్ తయారు చేస్తున్నారు. ఫుడ్ శాంపిల్స్ ను చెక్ చేయాలి అని డిమాండ్ చేశారు.

**బీసీల పిల్లలకు రూ.42 వేలు ఇవ్వాలి..**

ప్రైవేట్ ను నియంత్రించాల్సిన ముఖ్యమంత్రే పెద్ద పెద్ద కార్పొరేట్ హాస్పిటల్స్ ఓపెనింగ్ కు వెళ్తున్నాడు. అంటే ప్రైవేట్ దోపిడీని ఎంకరేజ్ చేస్తున్నట్లుగా ఆయనే సంకేతాలు ఇస్తున్నాడు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇవ్వాల్సిన 42 వేల రూపాయలు ఇవ్వకపోవటంతో 212 కోట్ల బకాయిలు పేరుకపోయాయి.

ఆయా స్కూల్స్ యాజమాన్యాలు పిల్లల వద్ద ఫీజు వసూలు చేస్తున్నాయి. బీసీల్లో ఆదాయం తక్కువ ఉన్న పిల్లలకు కూడా 42 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా. ఫీజు రీయింబర్స్ మెంట్ కు సంబంధించి రూ.11 వేల కోట్లు బకాయిలున్నాయి. వాటిలో ఇంజినీరింగ్ కాలేజ్ లకు సంబంధించి 7 వేల 5 వందల కోట్లు బకాయిలు ఉన్నాయి అని కవిత వివరించారు.

అలెన్, ఎక్స్ లెన్స్, రెజిలెన్స్, ఫిజిక్స్ వాలా అంటూ నార్త్ స్కూల్స్ పెడుతూ వాటిల్లో ఉద్యోగాలు నార్త్ వాళ్లకే ఇస్తున్నారు. తెలంగాణ వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వని స్కూల్స్ కు ప్రభుత్వం పర్మిషన్లు ఇవ్వొద్దు. అవసరమైతే తెలంగాణ ఉద్యమకారులకు పర్మిషన్లు ఇవ్వండి. వాళ్లైనా బతుకుతారు. కొన్ని స్కూల్స్ పిల్లలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నాయి. పేరెంట్స్ కు అపాయింట్ మెంట్ ఇవ్వకుండా వారిని పురుగుల్లా చూస్తున్న స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలి. నారాయణ, చైతన్య స్కూల్స్ ఏటా 15 వందల కోట్ల వ్యాపారం చేస్తున్నాయి. కానీ రకరకాల పేర్లతో ట్యాక్స్ కట్టకుండా ఎగగొట్టే ప్రయత్నం చేస్తున్నారు అని ఆమె ఆరోపించారు.

**విద్యాశాఖ మంత్రిగా సీఎం ఉండడం మన ఖర్మ...**

2 వేల రూపాయల పుస్తకాలకు 15 వేలు వసూలు చేస్తున్నారు. నారాయణ, చైతన్య స్కూల్స్ వాళ్లకు ప్రత్యేకంగా ప్రింటింగ్ యూనిట్స్ ఉన్నాయి. విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రే ఉండటం మన ఖర్మ. ఎన్నికల వరకు విద్యార్థుల అంశాన్ని రేవంత్ రెడ్డి వాడుకున్నాడు. గురుకులాల్లో విద్యార్థులు చనిపోతే కూడా కనీసం రివ్యూ చేయటం లేదు.

**అన్ని పాఠశాలల ముందు ధర్నా చేస్తం..**

తెలంగాణ వాళ్లకు అన్యాయం జరగవద్దని నిజామాబాద్ జిల్లాకు నారాయణ, చైతన్య స్కూల్స్ ను రానివ్వలేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ స్కూల్స్ వచ్చేశాయి. ప్రభుత్వ పరంగా ఈ అంశంపై కచ్చితంగా ఒక స్టాండ్ తీసుకోవాలి. స్కూల్స్ లో ఎంప్లాయిమెంట్ విషయంలో మన వాళ్లకు అవకాశం వచ్చేలా చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ స్కూల్స్ లో వేలాది మంది చాలా తక్కువ జీతాలకు పనిచేస్తున్నారు. వారికి అన్యాయం జరగకుండా మేము పోరాటం చేస్తాం. మేము డిమాండ్ చేసిన అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే జాగృతి పక్షాన అన్ని స్కూల్స్ ముందు ధర్నా చేస్తాం అని హెచ్చరించారు.

# ఒక్క వైసీపీ తప్ప అమరావతికి దేశమంతా మద్దతు ఇచ్చింది

రాజధానిగా ఉంటుందని, రాష్ట్రపతి ఆమోదంతో ఇది చట్టంగా మారి అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.

**పార్లమెంట్‌లో ప్రజా విజయం**

అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించే ప్రక్రియలో పార్లమెంట్‌లో దాదాపు అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపాయని చంద్రబాబు వివరించారు. కొన్ని పార్టీలు నేరుగా మద్దతు పలకగా, మిగిలినవి కూడా సహకరించాయని తెలిపారు. ఇది ప్రజా రాజధానికి దక్కిన గౌరవమన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్‌తో పాటు మద్దతిచ్చిన అన్ని రాజకీయ పార్టీలకు, ఎంపీలకు ఐదు కోట్ల ప్రజల తరఫున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

**ఒక్క వైసీపీ తప్ప.. దేశమంతా ఏకతాటిపై :** దేశంలోని అన్ని పార్టీలు తమ రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసం, దేశ ప్రయోజనాల కోసం అమరావతికి మద్దతుగా నిలిచాయని చంద్రబాబు అన్నారు. కానీ, ఈ రాష్ట్రంలో ఓట్లు వేయించుకుని గెలిచిన వైసీపీ మాత్రం రాష్ట్రానికి ద్రోహం చేసిందని తీవ్రంగా విమర్శించారు. "దేశమంతా ఒక దారి అయితే, వీళ్లది ఇంకో దారి అయ్యే పరిస్థితి వచ్చింది. దేశ ప్రయోజనాలు అవసరం లేదు, రాష్ట్రం నాశనమైనా పర్వాలేదు, మేమనుకున్నదే జరగాలని పట్టుదలతో ఉన్నారు. మేము అమరావతికి శాసనం చేస్తే, వాళ్లు దానిని నాశనం చేయాలనుకున్నారు" చంద్రబాబు ఆరోపించారు.

**అమరావతి ఆవిర్భావం.. అప్పటి పరిస్థితులు :** 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని, ఆదాయం లేక తీవ్ర ఆర్థిక కష్టాల్లో ఉన్నామని చంద్రబాబు గుర్తుచేశారు. ఆ క్లిష్ట సమయంలో, తనకున్న అనుభవంతో ఏడు ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేస్తేనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని స్పష్టం చేయడంతో, కేంద్రం ఆర్డినెన్స్ ద్వారా ఆ ప్రక్రియను పూర్తి చేసిందన్నారు. అనంతరం, శివరామకృష్ణన్ కమిటీ నివేదిక, ప్రజాభిప్రాయం మేరకు విజయవాడ-గుంటూరు మధ్య గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతిని ఎంపిక చేశామని తెలిపారు. రైతుల త్యాగాలతో, ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన ల్యాండ్ పూలింగ్ ద్వారా 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాల భూమిని ఇచ్చారని, వారిని అభివృద్ధిలో భాగస్వాములను చేశామని వివరించారు.

**విధ్వంసం సృష్టించి.. భవిష్యత్తును దెబ్బతీశారు :** గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అమరావతిపై కక్ష కట్టిందని, విధ్వంసకర రాజకీయాలతో రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి నెట్టిందని చంద్రబాబు ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావేదికను కూల్చివేయడంతో విధ్వంసానికి నాంది పలికారని, అమరావతి పనులను నిలిపివేశారని మండిపడ్డారు. మూడు రాజధానుల డ్రామాతో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని చూశారని, సింగపూర్ కన్సార్టియం వంటి అంతర్జాతీయ సంస్థలపై అవినీతి ఆరోపణలు చేసి వెళ్లగొట్టారని విమర్శించారు. రైతులు 1631 రోజుల పాటు పోరాడితే వారిపై అక్రమ కేసులు పెట్టి హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ దుర్మార్గాల వల్లే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి, దక్షిణాది రాష్ట్రాల్లో అత్యల్ప తలసరి ఆదాయంతో నిలిచిందని అన్నారు.

**తిరిగి పట్టాలెక్కిన పనులు.. భవిష్యత్ ప్రణాళిక ఇదే :** ప్రజలు ఇచ్చిన అఖండ విజయంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజన్ సర్కార్‌తో అమరావతి పనులు తిరిగి ప్రారంభమయ్యాయని చంద్రబాబు తెలిపారు. అమరావతిలో 9 ప్రత్యేక నగరాలు (గవర్నమెంట్, ఫైనాన్స్, నాలెడ్జ్, జస్టిస్, హెల్త్, స్పోర్ట్స్, టూరిజం, మీడియా, ఎలక్ట్రానిక్స్ సిటీలు) నిర్మిస్తామని పునరుద్ఘాటించారు. అమరావతి ఒక సెల్ఫ్ సస్టైనబుల్, ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని, దీని ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. 2028 నాటికి ఐకానిక్ భవనాలు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తి చేస్తామని, 2029లో ప్రధాని మోదీ చేతుల మీదుగా వాటిని ప్రారంభిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**ఇక శాశ్వతం.. ఎవరు ఆపలేరు :** పార్లమెంట్ చట్టబద్ధత కల్పించిన తర్వాత కూడా రాజధానిపై కొందరు అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని, "ఎక్కడ కూర్చుంటే అక్కడే రాజధాని" అనడం వారి తిక్కకు నిదర్శనమని చంద్రబాబు ఎద్దేవా చేశారు. అమరావతి అభివృద్ధిని ఎవరూ ఆపలేరని, ఇది అజేయం, అన్‌స్టాపబుల్, శాశ్వతం అని స్పష్టం చేశారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజియన్లను సమానంగా అభివృద్ధి చేస్తామని, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలను గ్రహించి, రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ట్రంప్ సంచలన నిర్ణయం.. విదేశీ మందులపై 100 శాతం సుంకం..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫార్మా రంగంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. దేశీయ భద్రత, సరఫరా వ్యవస్థలో ఎదురవుతున్న సమస్యలను కారణంగా చూపుతూ.. విదేశాల నుంచి దిగుమతి అయ్యే కొన్ని పేటెంట్ ఔషధాలపై 100 శాతం వరకు సుంకాలు విధిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశారు. అమెరికాలోనే మందుల తయారీని ప్రోత్సహించడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. ఈ పరిణామం ప్రపంచ ఫార్మా మార్కెట్‌తో పాటు, భారత కంపెనీల భవిష్యత్తుపైనా ఆందోళన కలిగిస్తోంది.

**కొత్త ఆదేశాలు ఏం చెబుతున్నాయి?**

ట్రంప్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం విదేశాల నుంచి దిగుమతి అయ్యే పేటెంట్ లేదా బ్రాండెడ్ ఔషధాలపై 100 శాతం వరకు టారిఫ్‌లు వర్తిస్తాయి. అయితే, అమెరికా ప్రభుత్వంతో "మోస్ట్ ఫేవర్డ్ నేషన్" ధరల ఒప్పందం కుదుర్చుకుని, అమెరికాలో తయారీ యూనిట్లను నిర్మిస్తున్న కంపెనీలకు సుంకాల నుంచి పూర్తి మినహాయింపు లభిస్తుంది. ధరల ఒప్పందం చేసుకోకపోయినా, అమెరికాలో తయారీ ప్రాజెక్టులు చేపడుతున్న కంపెనీలకు 20 శాతం సుంకం విధిస్తారు. నాలుగేళ్లలో ఈ సుంకం 100 శాతానికి పెరుగుతుంది. ఒప్పందాలు చేసుకోని పెద్ద కంపెనీలకు 120 రోజులు, ఇతర కంపెనీలకు 180 రోజుల గడువు ఇచ్చారు. ఈ లోపు ఒప్పందాలు చేసుకోకపోతే 100 శాతం సుంకాలు అమల్లోకి వస్తాయి. ఇప్పటికే 17 ప్రముఖ ఫార్మా కంపెనీలతో ధరల ఒప్పందాలు కుదిరినట్లు, వాటిలో 13 కంపెనీలు సంతకాలు చేసినట్లు వైట్‌హౌస్ అధికారులు తెలిపారు.

ప్రస్తుతం అమెరికాలో పంపిణీ అవుతున్న పేటెంట్ ఔషధాల్లో దాదాపు 53 శాతం విదేశాల్లోనే తయారవుతున్నాయని, కేవలం 15 శాతం యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియంట్స్ (ఏపీఐ) మాత్రమే దేశీయంగా ఉత్పత్తి అవుతున్నాయని ప్రభుత్వం పేర్కొంది. అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో అంతరాయాలు ఏర్పడితే, ప్రాణాలను రక్షించే మందుల కొరత ఏర్పడవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. క్యాన్సర్, అరుదైన వ్యాధులు, ఆటో ఇమ్యూన్ సమస్యల చికిత్సలో వాడే కీలక ఔషధాల కోసం దేశీయంగానే పటిష్ఠమైన తయారీ వ్యవస్థ ఉండాలని ట్రంప్ ప్రభుత్వం వాదిస్తోంది.

**భారత్‌పై ప్రభావం ఎంత?**

ప్రస్తుతానికి ఈ ఆదేశాల వల్ల భారత ఫార్మా రంగానికి తక్షణ ముప్పు లేదు. ఎందుకంటే, జెనరిక్ మందుల తయారీలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది.

ట్రంప్ ఆదేశాల నుంచి జెనరిక్స్, బయోసిమిలర్స్, అత్యవసర మందులకు మినహాయింపు ఇచ్చారు. దీంతో అమెరికాకు తక్కువ ధరకే మందులను ఎగుమతి చేస్తున్న భారత కంపెనీల వ్యాపారం యథావిధిగా కొనసాగనుంది.

అయితే, దీర్ఘకాలంలో దీని ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. పేటెంట్ మందులు, ఏపీఐలపై భారీ సుంకాలు విధించడం వల్ల భవిష్యత్తులో పెట్టుబడులు అమెరికాకు తరలిపోయే ప్రమాదం ఉంది. భారత్ వంటి తయారీ కేంద్రాల నుంచి కంపెనీలు తమ కార్యకలాపాలను అమెరికాకు మార్చేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. అంతేగాక ఏడాది తర్వాత జెనరిక్ దిగుమతులపై కూడా జాతీయ భద్రత కోణంలో సమీక్ష జరుపుతామని వైట్‌హౌస్ స్పష్టం చేసింది.

ఇది అమలైతే కాంప్లెక్స్ జెనరిక్స్, స్పెషాలిటీ ఇంజెక్టబుల్స్, బయోసిమిలర్స్‌పై ప్రభావం పడుతుంది. డాక్టర్ రెడ్డీస్, సన్ ఫార్మా, బయోకాన్ వంటి భారతీయ కంపెనీలు అమెరికాలో పేటెంట్ మందులను విక్రయిస్తున్నందున, భవిష్యత్తులో ధరల ఒత్తిడిని లేదా మరిన్ని నిబంధనలను ఎదుర్కోవచ్చు.

# 'ఒక్కో గిరిజన కుటుంబానికి ఆవు, గేదె ఇస్తాం'

తర్వాత చొరబాటుదారులను ఎంపిక చేసి వెనక్కి పంపుతుంది. చొరబాటుదారులందరినీ గుర్తించాం. ప్రస్తుతం సమయం కొంచెం తక్కువగా ఉంది. మాకు ఐదేళ్ల సమయం ఇవ్వండి. మేము గుర్తించిన చొరబాటుదారులను దేశం నుంచి వెళ్లగొడతాం. కాంగ్రెస్ పాలనలో గిరిజన సమాజ అభివృద్ధికి కేటాయించిన బడ్జెట్ రూ. 25,000 కోట్లు. నరేంద్ర మోదీ ప్రభుత్వం దాన్ని రూ. 1.38లక్షల కోట్లకు పెంచింది" అని అమిత్ షా పేర్కొన్నారు.

# హర్మూజ్ జలసంధి సంక్షోభం

## - నావికులను కోల్పోయిన ఏకైక దేశం భారత్

పశ్చిమాసియా సంక్షోభం తీవ్రరూపం దాల్చుతున్న వేళ, ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి పరిస్థితిపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఆ జలసంధిలో జరిగిన దాడుల్లో ఇప్పటివరకు భారతీయ నావికులే ప్రాణాలు కోల్పోవడం గమనార్హమని విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో జలసంధిని తిరిగి తెరవాల్సిన అవసరాన్ని భారత్ బలంగా నొక్కి చెప్పింది.

**అంతర్జాతీయ జలమార్గాల భద్రత అత్యంత కీలకం :** బ్రిటన్ నేతృత్వంలో 60కిపైగా దేశాలు పాల్గొన్న అంతర్జాతీయ వర్చువల్ సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పాల్గొన్నారు. ఆ సమావేశంలో సముద్రయాన స్వేచ్ఛ, అంతర్జాతీయ జలమార్గాల భద్రత అత్యంత కీలకమని భారత్ స్పష్టం చేసింది. ప్రపంచ వాణిజ్యానికి, ముఖ్యంగా ఇంధన సరఫరాకు హర్మూజ్ జలసంధి ఎంత ముఖ్యమో వివరించింది.

**నేరుగా దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం :** హర్మూజ్ జలసంధి ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు 20 శాతం వాటాను కలిగి ఉంది. ఈ మార్గం మూసివేయడం వల్ల గ్లోబల్ మార్కెట్లలో చమురు ధరలు భారీగా పెరిగాయి. ఈ ప్రభావం భారత్‌పై కూడా తీవ్రంగా పడుతోందని అధికారులు తెలిపారు. భారత్ ప్రపంచంలో అతిపెద్ద ముడి చమురు దిగుమతి దేశాల్లో ఒకటి కావడంతో, ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు నేరుగా దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.

**సముద్ర భద్రతపై మరింత అప్రమత్తంగా! :** ఇప్పటివరకు హర్మూజ్ జలసంధిలో జరిగిన దాడుల్లో విదేశీ జెండాలు కలిగిన వాణిజ్య నౌకల్లో పనిచేస్తున్న ముగ్గురు భారతీయ నావికులు మరణించారు. మరో నావికుడు గాయపడ్డాడు. ఈ విషయాన్ని భారత షిప్పింగ్ డైరెక్టరేట్ జనరల్ ధ్రువీకరించింది. ఈ ఘటనల నేపథ్యంలో భారత్ సముద్ర భద్రతపై మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది.

**దేశానికి సవాలు :** సమావేశంలో విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ, ప్రస్తుత సంక్షోభానికి ఏకైక పరిష్కారం యుద్ధం ముగింపు మరియు చర్చల ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. అన్ని దేశాలు పరస్పర సంభాషణ ద్వారా ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు. దౌత్య మార్గమే శాంతి సాధనకు ఉత్తమ మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియాలో జరుగుతున్న పరిణామాలు భారత్ ఇంధన భద్రతపై ప్రత్యక్ష ప్రభావం చూపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో స్థిరత్వం లేకపోవడం వల్ల సరఫరా వ్యవస్థ దెబ్బతింటోందని, ఇది దేశానికి సవాలుగా మారుతోందని చెప్పారు.

**204 మంది భారతీయులను భూభాగ మార్గం ద్వారా! :** ఇప్పటివరకు ఈ సంక్షోభంలో మొత్తం ఎనిమిది మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఒకరు ఇంకా కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు, ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే 204 మంది భారతీయులను భూభాగ మార్గం ద్వారా అజర్ బైజాన్‌కు తరలించారు. మరికొందరిని కూడా త్వరలో తరలించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొత్తంగా హర్మూజ్ జలసంధి సంక్షోభం ప్రపంచానికి గంభీర హెచ్చరికగా మారింది. ముఖ్యంగా భారత్ వంటి ఇంధన దిగుమతులపై ఆధారపడిన దేశాలకు ఇది పెద్ద సవాల్‌గా నిలుస్తోంది. పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోవాలంటే అంతర్జాతీయ సహకారం, చర్చలు,శాంతిచర్యలే కీలకమని భారత్ స్పష్టం చేసింది.

# నా మౌనాన్ని ఓటమిగా భావించొద్దు

## - ఆప్ ఉపనేత పదవి నుంచి తొలగించటంపై రాఘవ్ చడ్డా స్పందన

## - పార్లమెంటులో నా గొంతు నొక్కేందుకు ఆప్ ప్రయత్నమని వ్యాఖ్య

రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ ఉపనేత పదవి నుంచి తొలగించడంపై ఎంపీ రాఘవ్ చడ్డా స్పందించారు. ఈ వ్యవహారంపై తాను మౌనంగా ఉన్నానంటే దాని ఉద్దేశం ఓడిపోయినట్టు కాదన్నారు. ఈ మేరకు ఓ వీడియో సందేశాన్ని రాఘవ్ చడ్డా విడుదల చేశారు. పార్లమెంటులో తన గొంతు నొక్కేందుకు సొంత పార్టీయే ప్రయత్నించిందని మండిపడ్డారు. తనకు ఎప్పుడు అవకాశం లభించినా, ప్రజా సమస్యలనే ప్రస్తావించినట్లు చెప్పారు. ప్రజా సమస్యలను ఎత్తిచూపడం నేరమా అని ఆయన ప్రశ్నించారు. సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని ఆప్ నాయకత్వం, రాజ్యసభ సెక్రటరీని కోరుతూ లేఖ రాయటం తనను విస్మయానికి గురిచేసిందన్నారు. సామాన్యులకు మేలు చేసే ఎన్నో అంశాలను తాను లేవనెత్తానన్న రాఘవ్ చడ్డా, దానివల్ల ఆమ్ ఆద్మీ పార్టీకి వచ్చిన నష్టం ఏమిటని నిలదీశారు. తాను ప్రజల పక్షాన ఉంటానని, వారికోసం ఎంత దూరమైనా వెళ్తానని రాఘవ్ చడ్డా స్పష్టం చేశారు. "పార్లమెంట్‌లో నాకు ఎప్పుడు మాట్లాడే అవకాశం లభించినా ప్రజా సమస్యలనే లేవనెత్తుతా. బహుశా నేను ప్రస్తావించే అంశాలను సభలో సాధారణంగా చర్చించరేమో.

కానీ, ప్రజా సమస్యలను ఎత్తిచూపడం ఏమైనా నేరమా? నేనేమైనా తప్పు చేశానా? పార్లమెంట్‌లో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని మా పార్టీ స్వయంగా రాజ్యసభ సెక్రటరీకి చెప్పింది. అందుకే ఈ రోజు నేను ఈ ప్రశ్నలు అడగాల్సి వచ్చింది. ఎయిర్‌పోర్టుల్లో ఆహార ధరలు, టోల్ ప్లాజా దోపిడీ, గిగ్ వర్కర్ల సమస్యలు, టెలికాం కంపెనీల రీఛార్జ్ విధానాల సమస్యలను లేవనెత్తితే అది ఆమ్ ఆద్మీ పార్టీకే ప్రయోజనం కదా. దీని వల్ల పార్టీకి ఏం నష్టం జరుగుతోంది? ఎందుకు నన్ను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు? ఇలాంటి చర్యలతో నా గళాన్ని మీరు అణచివేయగలరు. కాని, ఇది నా ఓటమి కాదు. ప్రజలు నా పక్షాన ఉన్నారు. వారికోసం ఎంత దూరమైనా వెళ్తాను. నేను నది లాంటి వాడిని. సమయం వచ్చినప్పుడు వరదలా విరుచుకుపడతా"

**'మోదీకి వ్యతిరేకంగా మాట్లాడేందుకు ఆయన భయపడుతున్నారు'**

మరోవైపు రాఘవ్ చడ్డా వ్యాఖ్యలపై ఆప్ స్పందించింది. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా మాట్లాడేందుకు ఆయన భయపడుతున్నారని ఆరోపించింది. ఎయిర్‌పోర్ట్ క్యాంటీన్లలో సమోసా ధరలు తగ్గించడం వంటి అంశాలపై మాట్లాడటం ఏంటి అని ప్రశ్నించింది. "మేము అరవింద్ కేజ్రీవాల్ సైనికులం. నిర్భయత్వం మా సహజ లక్షణం. మోదీని చూసి భయపడేవాడు అసలు దేశం కోసం ఎలా పోరాడగలడు? పార్లమెంటులో ఒక పార్టీకి మాట్లాడటానికి పరిమిత సమయం మాత్రమే కేటాయిస్తారు. ఆ సమయం లోపల ఒకరు దేశాన్ని రక్షించడానికి పోరాటం చేయవచ్చు. లేదా కేవలం విమానాశ్రయ క్యాంటీన్‌లో సమోసాల ధరలు తగ్గించమని కూడా ప్రచారం చేసుకోవచ్చు.

గుజరాత్‌లో మా పార్టీ కార్యకర్తలను వందల సంఖ్యలో బీజేపీ నియంత్రణలో ఉన్న పోలీసులు అరెస్టు చేశారు. దీని గురించి ఎంపీ సభలో ఒక్క మాటైనా మాట్లాడారా? బంగాల్‌లో ఓటు వేసే ప్రాథమిక హక్కును లాగేసుకుంటున్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా సభలో ఒక తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు మా సహచరుడు దానిపై సంతకం చేయడానికి నిరాకరించారు. పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసినప్పుడు ఆయన మాత్రం తన సీట్లోనే కూర్చుండిపోయారు. బహుశా మోదీ కోసం తన హాజరు నమోదు చేయించుకోవడానికేనేమో! గత కొన్నేళ్లుగా, నువ్వు భయస్తుడిగా మారిపోయావు రాఘవ్. మోదీకి వ్యతిరేకంగా మాట్లాడాలంటేనే నువ్వు వణికిపోతున్నావు. దేశంలోని నిజమైన సమస్యల గురించి మాట్లాడటానికి నువ్వు భయపడుతున్నావు."

# బీఆర్ఎస్ క్లోజ్... ఆ పార్టీ రోడ్డున పడింది: పీసీసీ మహేశ్ గౌడ్

పరిస్థితి రోడ్డున పడిందని చెప్పారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని, దీనివల్ల అంతర్గత కలహాలు తారాస్థాయికి చేరుకున్నాయని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుతోందని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. అందుకే ఆ పార్టీని ప్రజలు దూరం పెడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని ధీమా వ్యక్తం చేశారు.

"ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో మాకు 100 సీట్లు రావడం ఖాయం" అని ఆయన జోస్యం చెప్పారు.

# మొదంపల్లిలో బయోఫ్లోక్ ఫిష్ ట్యాంక్స్ ప్రారంభం

**ప్రభుత్వ ప్రోత్సాహంతో మత్స్య రంగం**

**అభివృద్ధి ఉ మంత్రి వాకిటి శ్రీహరి**

**మత్స్యకారులకు ఆధునిక**

**సాంకేతికతతో కొత్త అవకాశాలు**

**గ్రామీణ యువతకు స్వయం ఉపాధి మార్గం ఉ**

**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**





**బాలానగర్, మొదంపల్లి, ఏప్రిల్ 03,** బాలానగర్ మండలంలోని మొదంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బయోఫ్లోక్ ఫిష్ ట్యాంక్స్ ను రాష్ట్ర మత్స్య, క్రీడల శాఖ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారు, జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలో ఆధునిక వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బయోఫ్లోక్ ఫిష్ కల్చర్ వంటి కొత్త సాంకేతికతలను గ్రామీణ ప్రాంతాలకు తీసుకువచ్చి, యువతకు ఆదాయ వనరులు సృష్టించడం తమ లక్ష్యమని తెలిపారు. మోదంపల్లి గ్రామంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు.

# ఎల్బీనగర్ చౌరస్తాలో దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహావిష్కరణ.

**ఎల్బీనగర్, ఏప్రిల్ 04,తేహెల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**
ఎల్బీనగర్ చౌరస్తాలో దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహావిష్కరణ. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం అణగారిన ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అగ్నికణిక, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ జయంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్.శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య కురుమ తన త్యాగంతో తెలంగాణ ప్రజల్లో తిరుగుబాటు జ్యోతి రగిలించి,దోపిడీ పాలనకు వ్యతిరేకంగా పోరాడే ధైర్యాన్ని నూరిపోశారు. ఆయన చూపించిన మార్గం, పోరాట స్ఫూర్తి నేటికీ ప్రతి ఒక్కరికి ఆదర్శం అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి మరియు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అజయ్ నగర్ లో మాజీ కార్పొరేటర్ చింతల పర్యటన.



**ఎల్బీనగర్, ఏప్రిల్ 04,తేహేల్క ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**
నాగోల్ డివిజన్ పరిధిలోని అజయ్ నగర్ కాలనీ లో ఈరోజు నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీలో నివసిస్తున్న ప్రజలను కలుసుకొని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ప్రధానంగా తాగునీటి సరఫరా, డ్రైనేజ్ సమస్యలు, రహదారుల పరిస్థితి, వీధి దీపాల లోపం వంటి అంశాలపై స్థానికులు తమ సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటం తమ బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ నివాసులు పాల్గొన్నారు.

# కేరళ పరిపాలన గురించి

# రేవంత్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు:మాజీ ఎమ్మెల్సీ.



**ఎల్బీనగర్,హయత్ నగర్,ఏప్రిల్ 04,తెహెల్క ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** కమ్యూనిస్టు ప్రభుత్వం అయిన కేరళ ముఖ్యమంత్రి విజయన్ గురించి తెలంగాణలో 6 గ్యారంటీలు అమలు చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం చాలా సిగ్గుచేటని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు విమర్శించారు.శుక్రవారం మన్సూరాబాద్ లోని సహారా ఎస్టేట్స్ ఉన్న ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన కేరళ ప్రభుత్వంపై విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి నోరు అదుపులో ఉండాలని,ఆయన చెప్పినట్లుగానే కేరళ అఖిలపక్షాన్ని తెలంగాణలో తీసుకొచ్చి ఆరు గ్యారంటీల అమలు తీరుపై మాట్లాడేందుకు దమ్ముందా అని సవాల్ విసిరారు. కేరళ ప్రభుత్వం విద్యా, వైద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో, పంచాయతీరాజ్ వ్యవస్థలో అన్ని రంగాల్లో దేశానికి రోల్ మోడల్ గా కేరళ ఉండడంతోనే కరోనా సమయంలో ప్రజలకు అక్కడి ప్రభుత్వం అండదండగా ఉండడంతోనే రెండోసారి వామపక్ష పార్టీ అధికారంలోకి వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.గతంలో తెరాస ఎమ్మెల్యే లు కేరళ ను సందర్శించి వైద్యం విధానాన్ని తెలుసుకుని తెలంగాణ లో బస్తీ దావఖానా ను ఏర్పాటు చేశారని, విజయన్ అనుభవం అంత రేవంత్ రెడ్డి వయసు లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ లో మహిళలకు 2500,వ్యవసాయ కూలీలకు 1200,కళ్యాణ లక్ష్మి కి తులం బంగారం, 1,16,000అమలు అయ్యాయా,వృత్తి సంఘాలు రేవంత్ రాకతో నిర్వీర్యం అయ్యాయని మండి పడ్డారు.6 ఆరు గ్యారెంటీ లపై ప్రజలు నిలదీస్తారని వాటిని పక్కదోవ పట్టించేందుకు ఎన్నికల వాగదానాలను పక్కకు పెట్టి కొత్త వాటిని తీసుకువచ్చి ప్రజల మభ్యపెడుతున్నారని కాంట్రాక్టు ఉద్యోగాలను ఉద్యోగస్తులను తొలగిస్తున్నారని మంత్రులు నియోజకవర్గం అవుతున్నారని మంత్రులు ఉన్న నియోజకవర్గాలకు నిధులు వస్తున్నాయని అసెంబ్లీలో అధికార పార్టీ ఎమ్మెల్యే చెప్పడం సిగ్గుచేటని అన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ సేవల అధ్యక్షులు మిద్దెల జితేందర్.

## యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టకు కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్రఅధ్యక్షులు మిద్దెల

**జితేందర్ కి శాలు వ పూల భోకేతో సన్మానం**

**స్వాగతం పలికిన రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల**

**బాలరాజ్.**





రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షు లు జితేందర్ దర్శన అనం తరం మాట్లాడుతూ...మన జిల్లాకువిచ్చేసిన సం దర్భంగా యాదాద్రి జిల్లా లో సేవాదళ్ ట్రైనింగ్ క్యాంప్ మూడు రోజులు ఏర్పాటు చేయాలని అలా గే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షు లు ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయక త్వంలో జిల్లావ్యాప్తంగా మూడు రోజులు సేవాదళ్ ట్రైనింగ్ క్యాంపు ఉంటుం ది.అందులో మండల స్థా యి గ్రామస్థాయి పట్టణ స్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి ఎవరైనా పాల్గొని శిక్షణ తీసుకొని పార్టీ క్రమ శిక్షణగా జెండా ఆవిష్కర ణ కార్యక్రమం మరియు వందేమాతరం.ధ్వజ్గీత్ జ నగణమన జెండా ఆవిష్క రణ చేసి పార్టీ బలోపేతం పార్టీ నిర్మాణం కొరకు గ్రా మస్థాయి నుంచి బూతు స్థాయి వరకు బలోపేతం చేసి మనం చేసిన పథకా లు రేషన్ కార్డులు గానీ సన్న బియ్యం గాని ఉచిత విద్యుత్ 200 యూనిట్లు ఆరోగ్యశ్రీరాబోయేరోజుల్లో పింఛన్లు పెంపు వృద్ధుల కు మరెన్నో పథకాలు ప్రజ ల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ ప్ర భుత్వం చేపట్టిన కార్యక్ర మాలు ఆధ్వర్యంలో కాంగ్రె స్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజ ల్లోకి తీసుకెళ్లి బలోపేతం చేసి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరెన్నోసం క్షేమ పథకాలు ప్రజలకు మేలు జరిగే విధంగా రా ష్ట్ర ముఖ్యమంత్రి వర్యు లు యనమల రేవంత్ రె డ్డి పిసిసిఅధ్యక్షులు మహే ష్ కుమార్ గౌడ్,భువనగి రి ఎంపీ చామల కిరణ్ కు మార్ రెడ్డి యాదాద్రి జిల్లా అధ్యక్షులు బీర్ల ఐలయ్య, మాజీ డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వం లో బలోపేతం చేయాలి.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సు బ్బూర్ శ్రీనివాస్ జిల్లా కాం గ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ జిల్లా జ నరల్ సెక్రెటరీ షేక్ వాజిద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ జనర ల్ సెక్రెటరీ బత్తిని జితేంద ర్ గౌడ్ శనిగల ఉపేందర్ మండల అధ్యక్షులు జల్తా రాజు సురేందర్.రాజుగౌడ్ ఆంజనేయులు తదితరు లు పాల్గొన్నారు.

# భారతీయ సైన్యంలో చేరేందుకు దరఖాస్తుకు

# ఏప్రిల్ 10 వతేదీ వరకు అవకాశం




**హైదరాబాద్, ఏప్రిల్ 3:** భారతీయ సైన్యం రిక్రూట్‌మెంట్ ఇయర్ 2027 కోసం ఫిబ్రవరి 13, 2026న విడుదల చేసిన నోటిఫికేషన్‌లో రిజిస్ట్రేషన్ చివరి తేదీ 1 ఏప్రిల్ 2026 వరకు ఉండగా, ఇప్పుడు ఆశావాదులైన అభ్యర్థులకు మరో అవకాశం కల్పించడానికి దరకాస్తు గడువును ఏప్రిల్ 10, 2026 వరకు పొడిగిస్తూ ప్రకటన వెలువడి. నిర్ణీత సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తి చేయలేని అర్హులైన యువతీ యువకులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసి పాల్గొనేలా చేయడానికి ఈ అవకాశం కల్పించారు. సైన్యంలో చేరేందుకు ఆసక్తి కలిగే అభ్యర్థులు ఈ అదనపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నూతన గడువు ముగిసేలోపు తమ దరఖాస్తు ప్రక్రియను www.joinindianarmy.nic.in ద్వారా పూర్తి చేయాలని ప్రకటనలో తెలిపారు. . అభ్యర్థులు తమ అర్హత (వయసు, విద్యార్హత, శారీరక ప్రమాణాలు) గురించి అధికారిక వెబ్‌సైట్‌లో తనిఖీ చేయాలని సూచించారు. భారతీయ సైన్యం దేశ యువతకు సాయుధ దళాల్లో సేవ చేసే సమాన అవకాశాలు కల్పించడానికి పూర్తిగా ఆటోమేటెడ్, న్యాయమైన మరియు పారదర్శక పద్ధతిని పాటిస్తారు. .ఈ నియామకాల్లో ఏవిధమైన సిఫార్సులకు తావులేదని, మోసపూరిత ఏజెంట్ల నుంచి అభ్యర్థులు తీవ్రంగా జాగ్రత్త వహించాలని, ఎంపిక పూర్తిగా మెరిట్ ఆధారంగా జరుగుతుంది. రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ఎలాంటి మధ్యవర్తికి ఎలాంటి పాత్ర లేదని ఆ నియామక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ అనువాదం సహజంగా, స్పష్టంగా మరియు అధికారిక స్వరంలో ఉండేలా చేశాను. మీకు ఏదైనా మార్పులు కావాలంటే చెప్పండి! అధికారిక వివరాల కోసం: *www.joinindianarmy.nic.in*. సందర్శించండి.



ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.

## దొడ్డి కొమురయ్య 99 వ జయంతి



ఆలేరు మండల మరియు పట్టణ కురుమ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య గారి 99 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ మరియు మండల కురుమ సంఘం అధ్యక్షులు బండ పర్వతాలు మరియు పట్టణ అధ్యక్షులు యగ్గి శ్రీశైలం మరియు మండల పట్టణ కురుమ సంఘం పెద్దలు అందరూ హాజరై ఘనంగా దొడ్డి కొమురయ్య గారికి ఘనంగా పూలమాలలు వేసి సత్కరించడం జరిగింది

## దొడ్డి కొమరయ్య 99 జయంతి వేడుకలు..



**.తెహేల్క న్యూస్ వలిగొండ** పట్టణ కేంద్రంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కురుమ కులస్తులు బీసీ సంఘాల నాయకులు పాల్గొని దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనియాడారు ఈ సందర్భంగా మండల బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ కురుమ కులస్తులు సంఘటితంగా మెలగాలని రాజకీయంగా ఎదగాలని హక్కులు కాపాడుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రేగు బీరప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహ ఏమో మల్లేష్ కంకాల కిష్టయ్య బీసీ నాయకులు రామచంద్రు మలుగు నాగులు కుక్కల శ్రీనివాసు మోతే సత్యనారాయణ రేగు శ్రీధర్ ఉల్లిపాయ పాండు రేగు మల్లికార్జున్ కొడే కృష్ణ నరేష్ సాయి లోకేష్ తదితరులు పాల్గొన్నారు

తెహెల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం


## గుర్రపు డెక్క ఆకులతో ధోబి ఘాటు ప్రధాన రహదారికి తీవ్ర అంతరాయం.



ఎల్బీనగర్, నాగోల్, ఏప్రిల్ 04, తెహెల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.
నాగోల్ డివిజన్ లో నాగోల్ చెరువు లో ఉన్న గుర్రపు డెక్కాకు తొలగించి దోబిఘాటు మెయిన్ ఎంట్రెన్స్ కు అడ్డంగా వేసిన దాన్ని వెంటనే తొలగించాలి. నాగోల్ చెరువులో గుర్రపుడెక్కాకు పేరుకుపోవడం వల్ల విపరీతమైన దోమలు బెడదా ఏర్పడిందని అట్టి గుర్రపుడే కాకును,ఎమ్మెల్యే చోరువతో తొలగించడం జరిగింది. కానీ ఆ యొక్క ఆకును నాగోలు దోబీ ఘాట్ కు ప్రధాన గేట్ ఎదురుగా రాకపోకలు అంతరాయం కలిగించేటట్టు వేసేసి చేతులు దులుపుకున్నారు కావున మా యొక్క దోభి ఘాటుకు రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా ఉన్నందున వెంటనే అట్టి తొలగించాలని బొడ్డుపల్లి కృష్ణ,నాగోల్ రజక సంఘం, మాజీ అధ్యక్షులు మనవి చేస్తున్నాను.

## మరణంలోనూ వీడని స్నేహ బంధం.. నలుగురిని మింగేసిన రీల్ మోజు..!



ఉత్తర ప్రదేశ్‌లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సోషల్ మీడియా రీల్స్ తీస్తుండగా ఐదుగురు స్నేహితులు నదిలో మునిగిపోయారు. గోరఖ్‌పూర్ జిల్లా రాప్తి నదిలోని మీర్జాపూర్ ఘాట్ వద్ద ఈ ఘటన జరిగింది. ఐదుగురు విద్యార్థులు గల్లంతయ్యారు. నలుగురు నీట మునిగి ప్రాణాలు కోల్పోగా, ఒకరు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నాడు.
ఉత్తర ప్రదేశ్‌లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సోషల్ మీడియా రీల్స్ తీస్తుండగా ఐదుగురు స్నేహితులు నదిలో మునిగిపోయారు. గోరఖ్‌పూర్ జిల్లా రాప్తి నదిలోని మీర్జాపూర్ ఘాట్ వద్ద ఈ ఘటన జరిగింది. ఐదుగురు విద్యార్థులు గల్లంతయ్యారు. నలుగురు నీట మునిగి ప్రాణాలు కోల్పోగా, ఒకరు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నాడు.
నలుగురు స్నేహితుల మృతదేహాలను పోలీసులు వెలికితీశారు. శుక్రవారం (ఏప్రిల్ 03) ఉదయం ముగ్గురు టీనేజర్ల మృతదేహాలు నదిలో తేలుతూ కనిపించడంతో ఆ ప్రాంతంలో కలకలం రేగింది.ఈ సంఘటన బుధవారం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో జరిగింది. రాణిదిహా సమీప ప్రాంతాలకు చెందిన ఐదుగురు స్నేహితులు, అమన్ అలియాస్ బీరు (15), వివేక్ నిషాద్ (15), గగన్ పాశ్వాన్ (15), అనికేత్ యాదవ్ (13), వారి స్నేహితుడు రాజకరణ్ అలియాస్ టైమ్‌పాస్, తమ సైకిళ్లపై విన్యాసాలు చేస్తూ, వీడియోలు తీస్తూ మీర్జాపూర్ ఘాట్‌కు చేరుకున్నారు. వారందరికీ నదిలో స్నానం చేసి రీల్స్ చేయాలనిపించింది. ఆ ఉత్సాహంలో, ఆ ఐదుగురు స్నేహితులు లోతైన నీటిలోకి దిగి మునిగిపోవడం ప్రారంభించారు. ఇంతలో, రాజ్‌కరణ్, ధైర్యం కూడగట్టుకుని సురక్షితంగా ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నాడు.రాజ్‌కరణ్ వెంటనే తన స్నేహితుల కుటుంబాలకు, పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, ఘాట్ వద్ద నాలుగు సైకిళ్లు, పిల్లల బట్టలు, మొబైల్ ఫోన్‌లను కనుగొన్నారు. అధికారులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టేందుకు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. బుధవారం రాత్రి చీకటి పడే వరకు ఎలాంటి పురోగతి లభించలేదు. గురువారం సాయంత్రం, సంఘటనా స్థలానికి సుమారు 100 మీటర్ల దూరంలో వివేక్ నిషాద్ మృతదేహం లభ్యమైంది. ఆ తర్వాత, శుక్రవారం ఉదయం, మిగిలిన ముగ్గురు యువకులు (అమన్, గగన్, అనికేత్ మృతదేహాలు రాప్తి నదిలో తేలుతూ కనిపించాయి.

గజఈతగాళ్లు మూడు మృతదేహాలను బయటకు తీయగానే, వందలాది గ్రామస్తులు, కుటుంబ సభ్యుల రోదనలతో ఘాట్ వద్ద వాతావరణం విషాదభరితంగా మారింది. తమ పిల్లల మృతదేహాలను చూసి తల్లిదండ్రులు ఓదార్చలేని విధంగా విలపించారు. అక్కడున్న ప్రతిఒక్కరూ కన్నీరు పెట్టుకున్నారు. పోలీసులు నాలుగు మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం పంపారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఢిల్లీని వణికించిన భూప్రకంపనలు... పరుగులు తీసిన జనం

దేశ రాజధాని ఢిల్లీతో పాటు, పరిసర ప్రాంతాల్లో శుక్రవారం నాడు భూమి కంపించింది. ఈ భూప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురై ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు వార్తలు రాలేదు.ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఘజియాబాద్, ఫరీదాబాద్‌తో పాటు ఉత్తరప్రదేశ్, హర్యానాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రకంపనల ప్రభావం స్పష్టంగా కనిపించింది. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ఇళ్లలోని ఫ్యాన్లు, ఇతర వస్తువులు ఊగిపోయాయని స్థానికులు తెలిపారు. ఆఫీసుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా భవనాలను ఖాళీ చేసి, సమీపంలోని ఖాళీ ప్రదేశాలకు చేరుకున్నారు. చాలామంది తమ అనుభవాలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.
ప్రస్తుతానికి ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు చెబుతున్నారు. భూకంప కేంద్రం ఎక్కడ ఉంది, రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత ఎంత నమోదైందనే వివరాలను ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. అత్యవసర సేవల బృందాలను అప్రమత్తం చేసినప్పటికీ, ఎలాంటి సహాయక కాల్స్ అందలేదని తెలిసింది. అటు, జమ్ముకశ్మీర్ ప్రాంతంలోనూ ప్రకంపనలు వచ్చినట్టు తెలుస్తోంది. వీటి తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.9గా నమోదైనట్టు సమాచారం. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతం భూకంపాల పరంగా అత్యంత ప్రమాదకరమైన 'సిస్మిక్ జోన్ 4' పరిధిలోకి వస్తుంది. ఈ కారణంగా ఇక్కడ స్వల్ప ప్రకంపనలు కూడా విస్తృత ప్రాంతంలో ప్రభావం చూపుతాయి. ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రశాంతంగా ఉండాలని అధికారులు సూచించారు. తదుపరి ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు లోక్‌సభ స్థానాల పెంపు బిల్లుపై జరగనున్న చర్చ!


: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి 18 వరకు జరగనున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణ బిల్లు ఆమోదం కోసం ఈ ప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గురువారంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగియాల్సి ఉంది. అయితే సభలను నిరవధికంగా వాయిదా వేయకుండా ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది.అంతకుముందు కేంద్ర సాయుధ పోలీసు బలగాల కోసం ఉద్దేశించిన సీఏపీఎఫ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్-2026 బిల్లుకు లోక్‌సభ ముజువాణి ఓటుతో ఆమోదముద్ర వేసింది. బిల్లు ఆమోదం పొందిన వెంటనే సభ వాయిదా పడింది. అయితే అత్యవసర ప్రభుత్వ కార్యకలాపాల నిమిత్తం ఈ నెల 16న సభను తిరిగి ప్రారంభించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కోరినట్లు స్పీకర్ ఓం బిర్లా వెల్లడించారు. సభ తిరిగి ప్రారంభమైనప్పుడు ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ ఉండవని స్పీకర్ స్పష్టం చేశారు.
లోక్ సభ స్థానాలను 543 నుంచి 816కు పెంచి, అందులో 273 స్థానాలు మహిళలకు రిజర్వు చేసే విధంగా బిల్లులో మార్పులు చేయనున్నట్లు సమాచారం. దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత వారం ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతోపాటు కాంగ్రెసేతర విపక్ష నేతలతోనూ చర్చించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్‌ల నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. అయితే లోక్ సభ స్థానాల పెంపు విషయంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ తో పాటు తృణముల్ కాంగ్రెస్ తో కేంద్రం మాట్లాడాల్సి ఉంది.కాగా, ఇటీవల లోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50 శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం పార్లమెంటు స్థానాలు 543 నుంచి 816కి చేరుతాయి. అదే సమయంలో 4,123 ఉన్న



అసెంబ్లీ స్థానాలు 6,185 పెరుగుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న 175 ఎమ్మెల్యే స్థానాలు 263కి, అటు తెలంగాణ అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి చేరుతాయి. మరోవైపు లోక్‌సభ స్థానాలు ఏపీలో 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కి పెరగనుంది.
అయితే, నియోజకవర్గాల సంఖ్య పెంచడానికి వీలుగా ముందుగా మహిళా రిజర్వేషన్ చట్టం, డీలిమిటేషన్ చట్టాలకు సవరణలు ప్రతిపాదిస్తూ ఈ పార్లమెంటు సమావేశాల్లో బిల్లులు తీసుకురాబోతున్నట్లు సమాచారం. లోక్‌సభలో ఇందుకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి చకచకా సీట్ల పెంపు కార్యక్రమం పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. సీట్ల పెంపు దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరుగుతాయని తెలుస్తోంది.
కేంద్ర ప్రభుత్వం 2023 సెప్టెంబరులో ఆమోదించిన బిల్లు ప్రకారం 2034 నుంచి మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావాల్సి ఉంది. రాజ్యాంగ అధికరణలు 170(3), 81(3) ప్రకారం 2026 తర్వాత ప్రచురించే జనాభా లెక్కల ఆధారంగా దేశంలో నియోజకవర్గాల పునర్విభజన చేయాలని నిబంధన ఉంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల అమలును 2034 నుంచి అమల్లోకి తేవాలని భావిస్తున్నట్లు ఇదివరకు భావించారు.

# భారత్‌కు వాతావరణ గండం.. 1,000 కి.మీ. మేర కమ్మేసిన మేఘాలు.. ఆ రాష్ట్రాలకు హై అలర్ట్..

అటు పాకిస్తాన్ నుంచి ఇటు భారత్ వరకు సుమారు వెయ్యి కిలోమీటర్ల మేర దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. బలమైన పశ్చిమ అవాంతరం ప్రభావంతో రాబోయే రోజుల్లో ఉత్తర భారతదేశం అస్థిరంగా మారబోతోంది. ఢిల్లీ నుంచి కాశ్మీర్ వరకు భారీ వర్షాలతో పాటు వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిది.
దేశంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోనుంది. . ఉత్తర భారతదేశం వైపు దూసుకొస్తున్న ఒక బలమైన పశ్చిమ అవాంతరం కారణంగా రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భారత్ నుంచి పాకిస్తాన్ వరకు సుమారు 1,000 కిలోమీటర్ల మేర భారీ మేఘాలు కమ్ముకున్నాయి. ఇది రాబోయే కొద్ది రోజుల్లో దేశంలోని పలు రాష్ట్రాల్లో విధ్వంసం సృష్టించే అవకాశం ఉందని తెలుస్తోంది.
మధ్యధరా సముద్రం నుంచి వస్తున్న ఈ పశ్చిమ అవాంతరం కారణంగా వాయువ్య భారతదేశం అంతటా వాతావరణం అస్థిరంగా మారింది. దీని ప్రభావం ప్రధానంగా కొన్ని ప్రాంతాలపై ఉండనుంది. జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో భారీ హిమపాతం లేదా వర్షం కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడవచ్చు. రాజస్థాన్ రాష్ట్రంలో కూడా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంది.
వడగళ్ల వాన.. పెరగనున్న చలి తీవ్రత
వాతావరణ శాస్త్రవేత్తల విశ్లేషణ ప్రకారం.. రాబోయే వారాల్లో వాతావరణం మరింత తేమగా మారనుంది. హిమాలయ పర్వత



పాదాల వద్ద ఉన్న ప్రాంతాల్లో, మైదాన ప్రాంతాల్లో వడగళ్ల వాన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ అకాల వర్షాల వల్ల ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయి, ప్రజలు మళ్లీ చల్లని గాలులను అనుభవించే అవకాశం ఉంది.
అప్రమత్తంగా ఉండాలి
మెరుపులు, భారీ వర్షాల నేపథ్యంలో ఆయా రాష్ట్రాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రైతులు తమ కోతకు వచ్చిన పంటలను కాపాడుకోవాలని, ప్రయాణికులు పర్వత ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు జాగ్రత్త వహించాలని హెచ్చరికలు జారీ చేశారు. వాతావరణం క్రమంగా అస్థిరంగా మారుతుండటంతో ఐఎమ్‌డి నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోంది.

# బ్రతికుండగానే చావు భయం.. దీన్ని జయిస్తే ఇక మీకు తిరుగులేనట్టే.. ఏంటో తెలుసా?

మీరు బ్రతికి ఉండగానే.. మిమ్మల్ని ఒక చీకటి గదిలో సెవపేటికలో పెట్టి మూసేస్తే.. అప్పుడు మీకేమనిపిస్తుంది. ఒక్కసారిగా ఊరిరాడిపోయిన అనుభవం కలుగుంది. చావు భయం ఒక్కక్షణం మన కళ్లముందు కనిపిస్తోంది. వెంటనే డోర్ ఓపెన్ చేసి బయటకురావాలి అనిపిస్తోంది కదా.. కానీ ఇదే ఇప్పుడు జపాన్‌లో ట్రెండ్‌గా కొనసాగుతుంది. అక్కడి ప్రజలు బతికుండగానే ఆ శవపేటికలో పడుకుని, మరణాన్ని అనుభవపూర్వకంగా చూడాలనుకుంటున్నారు.జపాన్ దేశం ఎప్పుడూ తన వినూత్న ఆలోచనలతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తూనే ఉంటుంది. తాజాగా అక్కడ ప్రాచుర్యం పొందుతున్న కాఫిన్ థెరపీ అంటే శవపేటిక చికిత్స ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మనిషి చనిపోయిన తర్వాత మాత్రమే శవపేటికను ఉపయోగిస్తారన్నది జగమెరిగిన సత్యం. కానీ జపాన్ ప్రజలు మాత్రం బతికుండగానే ఆ శవపేటికలో పడుకుని, మరణాన్ని అనుభవపూర్వకంగా చూడాలనుకుంటున్నారు. టోక్యోలోని అనేక ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఈ ఈవెంట్లలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. ఒక చీకటి గదిలో పువ్వులతో అలంకరించిన శవపేటికలో వారు పడుకోగానే.. నిర్వాహకులు దాని మూతను గట్టిగా మూసివేస్తారు. సుమారు 30 నిమిషాల పాటు ఆ గాఢాంధకారంలో నిశ్శబ్ద వాతావరణంలో గడపడం వల్ల మనిషికి తన అంతరాత్మతో మాట్లాడే అవకాశం లభిస్తుందని..



జీవితంలోని అనవసరపు ఆందోళనలు తొలగిపోతాయని అక్కడి నిర్వాహకులు చెబుతున్నారు.సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినప్పటికీ, జపాన్ సమాజంలో ఒంటరితనం, పని ఒత్తిడి విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈ మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఈ వింత ట్రెండ్ ఒక మందులా పనిచేస్తోందని స్థానికులు భావిస్తున్నారు. శవపేటికలో ఉన్న ఆ అరగంట సమయంలో.. నేను నిజంగా చనిపోతే నా కుటుంబ పరిస్థితి ఏంటి? నేను సాధించాల్సింది ఇంకా ఏముంది? అనే ప్రశ్నలు వారిలో ఉదయిస్తున్నాయని, ఇది వారిని మరింత బాధ్యతాయుతంగా మారుస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఈ ప్రక్రియ కేవలం భయపెట్టడానికి కాదు.. మరణం అనేది ఎంత అనివార్యమో గుర్తు చేస్తూ.. మన దగ్గర ఉన్న సమయాన్ని ఎంత విలువైనదిగా మార్చుకోవాలో నేర్పడానికి అని వారు నమ్ముతున్నారు. శవపేటిక నుంచి బయటకు వచ్చిన ప్రతి వ్యక్తి మొహంలో ఒక తెలియని ప్రశాంతత, మళ్ళీ పుట్టినట్లుగా ఉండే ఒక కొత్త ఉత్సాహం కనిపిస్తుండటం విశేషం.
ఈ వింత ఆచారంపై ప్రపంచవ్యాప్తంగా భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నప్పటికీ.. జపాన్ యువత మాత్రం దీనికి జై కొడుతోంది. సాధారణంగా మరణం అంటే భయం ఉంటుంది. కానీ ఆ భయాన్ని గెలవడమే ఈ థెరపీ ప్రధాన లక్ష్యం. మరణాన్ని స్మరించుకోవడం అంటే జీవితాన్ని ప్రేమించడమే.. అనే ప్రాచీన సూత్రాన్ని వీరు పాటిస్తున్నారు. భారీగా పెరిగిన ఆత్మహత్యల రేటును తగ్గించడానికి, మానసిక దృఢత్వాన్ని పెంచడానికి ఇలాంటి ప్రయోగాలు ఉపయోగపడతాయని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఒక్క మాటలో చెప్పాలంటే మరణం యొక్క నిశ్శబ్దాన్ని రుచి చూసిన వారు.. జీవితంలోని కోలాహలాన్ని మరింత ఆనందంగా స్వీకరిస్తారని ఈ కాఫిన్ ట్రెండ్ నిరూపిస్తోంది. మరణపు అంచు దాకా వెళ్లి తిరిగి రావడం అంటే అది నిజంగా ఒక సాహసమే మరి.

# యుద్ధం తెచ్చిన తంట.. యూఎస్ ఆర్మీ చీఫ్ తొలగింపు..

ఇరాన్ యుద్ధం నేపథ్యంలో అమెరికా తన సైన్యాధిపతిని తొలగించింది. రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, సైన్యాధిపతి రాండీ జార్జ్‌ను తక్షణమే పదవీ విరమణ చేయాలని ఆదేశించారు. ఆయన నిష్క్రమణ తరువాత, డిప్యూటీ చీఫ్ జనరల్ క్రిస్టోఫర్ లానెవ్ తాత్కాలిక సైన్యాధిపతిగా బాధ్యతలు అప్పగించారు. జార్జ్ 2023 ఆగస్టులో సైన్యాధిపతి అయ్యారు. ఈ పదవి కాలపరిమితి నాలుగేళ్లు. ఆయన పదవీకాలం ఇంకా ఒక సంవత్సరం మిగిలి ఉంది.ఇరాన్ యుద్ధం నేపథ్యంలో అమెరికా తన సైన్యాధిపతిని తొలగించింది. రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, సైన్యాధిపతి రాండీ జార్జ్‌ను తక్షణమే పదవీ విరమణ చేయాలని ఆదేశించారు. ఆయన నిష్క్రమణ తరువాత, డిప్యూటీ చీఫ్ జనరల్ క్రిస్టోఫర్ లానెవ్ తాత్కాలిక సైన్యాధిపతిగా బాధ్యతలు అప్పగించారు. జార్జ్ 2023 ఆగస్టులో సైన్యాధిపతి అయ్యారు. ఈ పదవి కాలపరిమితి నాలుగేళ్లు. ఆయన పదవీకాలం ఇంకా ఒక సంవత్సరం మిగిలి ఉంది.అమెరికా సైన్యాధిపతి జనరల్ రాండీ జార్జ్‌ను పదవి నుంచి తక్షణమే పదవీ విరమణ చేయాలని హెగ్సెత్ కోరారు. ఆ ఉన్నత సైనిక అధికారిని పదవి నుంచి వైదొలగమని హెగ్సెత్ కోరినట్లు పెంటగాన్ ధృవీకరించింది. జార్జ్ రాజీనామాకు గల కారణాలు తెలియాల్సి ఉంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జాతీయ భద్రతా అజెండాను అమలు చేయడానికి, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఆ విభాగాన్ని వేగంగా పునర్వ్యవస్థీకరించి, ఉన్నత స్థాయి జనరల్స్, అడ్మిరల్స్‌ను తొలగించారు. గత సంవత్సరం పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి హెగ్సెత్ డజనుకు పైగా ఉన్నత స్థాయి జనరల్స్ మరియు అడ్మిరల్స్‌ను తొలగించారు.పదాతిదళ అధికారి అయిన జార్జ్, వెస్ట్ పాయింట్ మిలిటరీ అకాడమీ నుండి పట్టభద్రుడయ్యారు. మొదటి గల్ఫ్ యుద్ధంతో పాటు ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లలో కూడా పనిచేశారు. ఆయన 2023లో సైన్యంలో అత్యున్నత పదవికి నియమితులయ్యారు. ఈ పదవిలో సాధారణంగా నాలుగేళ్ల పదవీకాలం ఉంటుంది. అత్యున్నత పదవిని చేపట్టక ముందు, జార్జ్ ఆర్మీ వైస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేశారు. అంతకు ముందు అప్పటి రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్‌కు సీనియర్ సైనిక సలహాదారుగా పనిచేశారు.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,40,744.56 | ₹1,29,015.85 |
| ముంబయి | ₹1,40,470.00 | ₹1,28,948.86 |
| న్యూఢిల్లీ | ₹1,37,487.82 | ₹1,26,030.51 |



# వ్యాపారం

## కరిగిపోతున్న విదేశీ నిల్వలు..
## మరో రూ.లక్ష కోట్లు డౌన్



విదేశీ మారకం నిల్వలు కరిగిపోతున్నాయి. రూపాయి విలువ పాతాళానికి పడిపోవడంతోపాటు విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ అంతకంతకు పడిపోవడంతో ఫారెక్స్ రిజర్వుల భారీగా పడిపోతు న్నాయి. మార్చి నెల చివరివారంలో ఫారెక్స్ రిజర్వులు 10.288 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.లక్ష కోట్లు) తరిగిపోయి 688.058 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది. అంతక్రితం వారంలోనూ రిజర్వులు 11.414 బిలియన్ డాలర్లు పడిపోయిన విషయం తెలిసిందే. మొత్తంగా వరుసగా రెండు వారాల్లో రిజర్వులు 22 బిలియన్ డాలర్లు పడిపోయాయి. ఈ ఏడాది ఫిబ్రవరి చివరి వారంలో రికార్డు స్థాయి 728.494 బిలియన్ డాలర్లకు చేరుకున్న ఫారెక్స్ రిజర్వులు గడిచిన నెల రోజుల్లోనే 30 బిలియన్ డాలర్ల స్థాయిలో పతనం చెందాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా రూపాయి కరెన్సీ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నది. మార్చి 27తో ముగిసిన వారాంతానికి గాను విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 6.622 బిలియన్ డాలర్లు తగ్గి 551.072 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్టు సెంట్రల్ బ్యాంక్ తాజాగా వెల్లడించింది. డాలరేతర కరెన్సీలు అయిన యూరో, పౌండ్, యెన్ కరెన్సీలు తీవ్ర ఆటుపోటులకు గురికావడం వల్లనే విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తులు తరిగిపోయాయని సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది.

అలాగే పసిడి రిజర్వులు మరింత తగ్గాయి. 3.666 బిలియన్ డాలర్లు తగ్గి 113.521 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్టు వెల్లడించింది. అలాగే స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ మాత్రం 17 మిలియన్ డాలర్లు ఎగబాకి 18.649 బిలియన్ డాలర్లకు చేరుకోగా, ఐఎంఎఫ్ వద్ద నిల్వలు 17 మిలియన్ డాలర్లు తగ్గి 4.816 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

## మారిన గ్రాట్యుటీ రూల్స్




### ఎవరు అర్హులు?

గ్రాట్యుటీ అర్హతలో కొత్త కార్మిక చట్టాలతో కీలక మార్పులే చోటుచేసుకున్నాయి. కేవలం ఏడాదిపాటు సర్వీస్ కొనసాగితే ఉద్యోగులు గ్రాట్యుటీకి అర్హులే. మునుపు ఇది కనీసం ఐదేండ్లుగా ఉన్నది. అయితే ఈ నిబంధన ఎప్పట్నుంచి వర్తిస్తుంది? అన్న సందిగ్ధం అంతటా నెలకొన్న నేపథ్యంలో కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ తమ ఎఫ్ఏక్యూ డాక్యుమెంట్లలో ఒకదానిలో స్పష్టత ఇచ్చింది. గత ఏడాది నవంబర్ 21 నుంచి కొత్త గ్రాట్యుటీ రూల్స్ అమల్లోకి వస్తాయన్నది. దీంతో 2025 నవంబర్ 21న, ఆ తర్వాత కంపెనీల్లో చేరిన వర్కర్లకు ఈ నిబంధన వర్తిస్తుంది. అలాగే ప్రో రాటా ప్రాతిపదికన ఫిక్స్‌డ్-టర్మ్ ఎంప్లాయీస్, కాంట్రాక్ట్ వర్కర్లే అర్హులు. ఏడాది, రెండేండ్లకుగాను రాతపూర్వక ఒప్పందంపై ఉద్యోగంలో చేరేవారే ఫిక్స్‌డ్-టర్మ్ ఉద్యోగులు. కాగా, శాశ్వత లేదా రెగ్యులర్ ఉద్యోగులకు ఎప్పట్లాగే ఐదేండ్లపాటు ఒకే సంస్థలో పనిచేస్తేనే ఆ కంపెనీ నుంచి గ్రాట్యుటీ ప్రయోజనం పొందడానికి వీలుంటుంది.


# క్రీడలు

## సెమీస్‌కు నిఖత్.. భారత్‌కు మూడు పతకాలు ఖాయం



ఉలన్‌బాతర్ : ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు అదరగొడుతున్నారు. టోర్నీ ఐదో రోజు తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్‌తో పాటు ప్రియా, ప్రీతి పవార్ సైతం సెమీస్‌కు చేరి దేశానికి మూడు పతకాలు ఖాయం చేశారు. మహిళల 51 కిలోల క్యాటగిరీ క్వార్టర్ బౌట్‌లో ఆదినుంచే పూర్తి నియంత్రణతో ఆడిన నిఖత్.. రిఫరీ స్టాప్ కాంటెస్ట్ (ఆర్ఎఫ్‌సీ)తో ఫిలిప్పీన్స్‌కు చెందిన జియాన్ బగుహిన్‌ను ఓడించి సెమీస్ చేరింది. సెమీస్‌లో ఈ తెలంగాణ అమ్మాయి.. 2024 ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ అయిన వు యు (చైనా)తో అమీతుమీ తేల్చుకోనుంది. మహిళల 60 కిలోల విభాగంలో ప్రియ.. 4-1తో చెంగ్యు యాంగ్ (చైనా)ను చిత్తుచేసింది. ఫైనల్ బెర్తు కోసం ఆమె సెమీస్‌లో నమున్ మొంఖొర్ (మంగోలియా)తో తలపడుతుంది. 54 కేజీల క్యాటగిరీలో వరల్డ్ బాక్సింగ్ కప్ స్వర్ణ విజేత ప్రీతి.. 5-0తో మంగున్ సెత్సెగ్ (మంగోలియా)ను మట్టికరిపించి సెమీస్‌కు అర్హత సాధించింది.

## కింగ్స్ పంజాబ్.. చెన్నైపై ఘన విజయం






### రాణించిన అయ్యర్, ప్రభ్‌సిమ్రన్
### మాత్రె మెరుపులు వృథా

చెన్నై : ఐపీఎల్‌లో నిరుటి రన్నరప్ పంజాబ్ కింగ్స్ వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. శుక్రవారం చిదంబరం స్టేడియంలో జరిగిన పోరులో పంజాబ్ 5 వికెట్ల తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్‌పై ఘన విజయం సాధించింది. చెన్నైని వారి సొంత ఇలాఖాలో మట్టికరిపించిన పంజాబ్ వరుసగా రెండో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. చెన్నై నిర్దేశించిన 210 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి విజయాన్నందుకుంది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (29 బంతుల్లో 50, 4ఫోర్లు, 3సిక్స్‌లు) అర్ధసెంచరీకి తోడు ప్రభ్‌సిమ్రన్‌సింగ్(43), ప్రియాంశ్ ఆర్య (39), కనోలి (36) రాణించడంతో పంజాబ్ గెలుపు సులువైంది.

హెన్రీ, కంబోజ్ రెండేసి వికెట్లు తీశారు. తొలుత కింగ్స్ ఆహ్వానం మేరకు ఫస్ట్ బ్యాటింగ్ చేసిన చెన్నై.. ఆయుష్ మాత్రె (43 బంతుల్లో 73, 6 ఫోర్లు, 5 సిక్స్‌లు) వీరవిహారానికి తోడు శివమ్ దూబె (27 బంతుల్లో 45 నాటౌట్, 5 ఫోర్లు, 1 సిక్స్), సర్ఫరాజ్ ఖాన్ (12 బంతుల్లో 32, 6 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడటంతో 20 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది. విజయ్‌కుమార్(2/38) రాణించాడు.

**ఆయుష్ అదుర్స్ :** చెన్నై ఇన్నింగ్స్‌లో ఆయుష్ ఆటే హైలైట్. సీఎస్‌కే గంపెడాశలు పెట్టుకున్న సంజూ శాంసన్ (7) చెపాక్‌లోనూ నిరాశపరిచినా కెప్టెన్ రుతురాజ్ (28) అండతో మెరీనా తీరాన మాత్రె రెచ్చిపోయాడు. క్రీజులోకి వస్తూనే బార్ట్‌లెట్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో తన ఉద్దేశాన్ని చెప్పకనే చెప్పిన ఈ యువ సంచలనం.. యాన్సెన్ ఓవర్లో స్కేర్ లెగ్, మిడాన్ మీదుగా రెండు భారీ సిక్స్‌లు కొట్టాడు. ఆ తర్వాత అతడి బాదుడుకు బలైంది స్టోయినిస్. అతడి బౌలింగ్‌లోనూ రెండు భారీ సిక్స్‌లతో 17 రన్స్ రాబట్టడమే గాక 29 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. ఓవర్‌కు పది పరుగులకు తగ్గకుండా సాగుతున్న చెన్నై జోరుకు చాహల్ బ్రేకులు వేశాడు. అతడి 12వ ఓవర్లో బంతిని స్వీప్ చేయబోయిన రుతురాజ్.. బౌండరీలైన్ వద్ద వధేరా చేతికి చిక్కడంతో 55 బంతుల్లో 96 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వైశాక్ వేసిన మరుసటి ఓవర్లో థర్డ్ మ్యాన్ వద్ద చాహల్‌కు క్యాచ్ ఇవ్వడంతో మాత్రె ఇన్నింగ్స్ ముగిసింది. కార్తీక్ (1) విఫలమైనా ఆరో స్థానంలో వచ్చిన సర్ఫరాజ్.. ఉన్నది కొద్దిసేపే అయినా టెక్నిక్‌తో కూడిన ఆటతో ఆకట్టుకున్నాడు. అర్ష్‌దీప్, వైశాక్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చాడు. సర్ఫరాజ్ నిష్క్రమించినా అప్పటికే క్రీజులో కుదురుకున్న దూబె.. భారీ షాట్లతో చెన్నైకి ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు.

**పంజాబ్ ఆడుతూ పాడుతూ..** ఛేదనను పంజాబ్ దూకుడుగానే ఆరంభించింది. ఓపెనర్లు ప్రియాన్ష్, ప్రభ్‌సిమ్రన్ వేగంగా ఆడటంతో పవర్ ప్లేలో ఆ జట్టు 68/1తో పటిష్ట స్థితిలో నిలిచింది. హెన్రీ రెండో ఓవర్లో ప్రియాన్ష్ 4, 6, 4 బాదగా.. కంబోజ్ ఓవర్లో ప్రభ్‌సిమ్రన్ మూడు బౌండరీలతో అలరించాడు. ధాటిగా ఆడే క్రమంలో ఆర్యను హెన్రీ బౌల్డ్ చేసినా.. గత మ్యాచ్ హీరో కూపర్ కనోలితో కలిసి ప్రభ్‌సిమ్రన్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. ఈ జోడీ రెండో వికెట్‌కు 33 పరుగులు జోడించింది. అయితే నూర్ అహ్మద్ 9వ ఓవర్లో ప్రభ్‌సిమ్రన్ రనౌట్ అవగా 12వ ఓవర్లో కనోలిని కంబోజ్ ఔట్ చేయడంతో కింగ్స్ మూడో వికెట్ కోల్పోయింది. 6 ఓవర్లలో ఆ జట్టు విజయానికి 62 రన్స్ అవసరమవగా క్రీజులో ఉన్న కెప్టెన్ శ్రేయస్, వధేరా చెన్నై బౌలర్లను చెడుగుడు ఆడుకున్నారు. ముఖ్యంగా మంచి ఫామ్‌మీదున్న అయ్యర్.. బౌండరీలతో దుమ్మురేపాడు. తన ఇన్నింగ్స్‌లో 4ఫోర్లు, 3సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. వెంటవెంటనే అయ్యర్, నేహాల్ వధేరా(10) ఔటైనా..శశాంక్‌సింగ్ (14 నాటౌట్), స్టొయినిస్(9 నాటౌట్) పంజాబ్‌కు అలవోక విజయాన్నందించారు.

**సంక్షిప్త స్కోర్లు**

చెన్నై: 20 ఓవర్లకు 209/5 (మాత్రె 73, దూబె 45లి, వైశాక్ 2/38, చాహల్ 1/21);

పంజాబ్: 18.4 ఓవర్లలో 210/5(అయ్యర్ 50, ప్రభ్‌సిమ్రన్ 43, కంబోజ్ 2/43, హెన్రీ 2/54)

# మెగాస్టార్ నెక్స్ట్ టార్గెట్ 500 కోట్లే!



సీనియర్ హీరోల్లో మెగాస్టార్ చిరంజీవి సరికొత్త రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. సంక్రాంతి కానుకగా విడుదలైన మన శంకర వరప్రసాద్ గారు బాక్సాఫీస్ వద్ద ఏకంగా 400 కోట్ల వసూళ్లను రాబట్టి మెగా స్టామినాను మరోసారి చాటిచెప్పింది. దీంతో చిరంజీవి కెరీర్ లో ఇదే టాప్ గ్రాసర్ గా నిలిచింది. ఈ భారీ విజయం అందించిన ఉత్సాహంతో మెగాస్టార్ తదుపరి చిత్రాల లక్ష్యం 500 కోట్ల మార్కుగా ఫిక్స్ అయింది. వయసుతో సంబంధం లేకుండా యువ హీరోలకు పోటీనిస్తూ చిరంజీవి చేస్తున్న ప్రయోగాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుం టున్నాయి. 400 కోట్ల క్లబ్‌లో చేరడం అనేది ఒక సీనియర్ హీరోకు సామాన్యమైన విషయం కాదు. మెగాస్టార్ మాత్రం ఇక్కడితో ఆగరు. రాబోయే చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద మరిన్ని సంచలనాలపైనా అన్నయ్య గురి ఉంటుంది. ఈ నేపథ్యంలో అందరి దృష్టి చిరంజీవి నటిస్తోన్న సోషియో ఫాంటసీ అడ్వెంచర్ విశ్వంభర పైనే ఉంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోన్న ఈ చిత్రం మెగాస్టార్ కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన సినిమాగా ఇప్పటికే హైలైట్ అవుతోంది. బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అత్యున్నత స్థాయిలో వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. ఈ సినిమాకున్న క్రేజ్, మేకింగ్ వాల్యూస్ చూస్తుంటే? ఇది ఈజీగా 500 కోట్ల మార్కును అందు కుంటుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం విశ్వంభర గ్రాఫిక్స్ పనుల కారణంగా కొంత ఆలస్యమైనా? జులై 2026లో విడుదలయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా జులై 24వ తేదీకి మెగాస్టార్ కెరీర్‌లో ఇంద్ర రిలీజ్ సెంటిమెంట్ ఉండటంతో అదే రోజున ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో పాటు చిరంజీవి శ్రీకాంత్ ఓదెల , బాబీ కొల్లిల కాంబినేషన్‌లో రాబోయే సినిమాలు కూడా వందల కోట్లవ వసూళ్ల టార్గెట్‌తోనే సెట్స్ పైకి వెళ్తున్నాయి. మొత్తానికి మెగాస్టార్ తన సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ బాక్సాఫీస్ చక్రవర్తిగా ఏకఛత్రాధిపత్యం వహిస్తున్నారు. 400 కోట్ల రికార్డుతో మొదలైన ఈ ప్రస్థానం విశ్వంభరతో 500 కోట్ల మైలు రాయిని చేరుకుంటుందా ? లేదా? అన్నది చూడాలి. త్వరలోనే బాబి దర్శకత్వంలో తెరకెక్కనున్న చిత్రం రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. ఈ సినిమా తో పాటు శ్రీకాంత్ ఓదెల ప్రాజెక్ట్ ను కూడా పట్టాలెక్కించాలని చిరంజీవి ప్లాన్ చేస్తున్నారు.

## ఊహించినట్టుగానే టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న
# సల్మాన్ ఖాన్..



భారతీయ సినీ పరిశ్రమలో పాన్ ఇండియా ట్రెండ్ మరింత బలపడుతున్న తరుణంలో టాలీవుడ్-బాలీవుడ్ కలయికలో మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టబడింది. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి, బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్‌తో చేతులు కలపడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మించనుండగా, అధికారిక ప్రకటన మార్చి 30న వెలువడింది. ఈ ప్రాజెక్ట్‌పై గత కొంతకాలంగా వినిపిస్తున్న రూమర్లకు తెరదించుతూ స్వయంగా సల్మాన్ ఖాన్ తన సోషల్ మీడియా ద్వారా అనౌన్స్ చేశారు. "దిల్, దిమాగ్, జిగర్ సౌ ఫ్రమ్ దిస్ ఏప్రిల్" అంటూ చేసిన పోస్టు ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్ ఇచ్చింది. ఈ ట్యాగ్‌లైన్ చూస్తుంటే సినిమా యాక్షన్, ఎమోషన్ మేళవింపుగా ఉండబోతుందని స్పష్టమవుతోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని దిల్ రాజు తన బ్యానర్‌పై భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. టాలీవుడ్-బాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ మూవీ కోసం ఎక్కడా రాజీపడకుండా హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందించనున్నారు. కో-ప్రొడ్యూసర్లుగా కుల్దీప్ రాథోడ్, రఫీ ఖాజీ వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. ముంబైలో భారీ సెట్లు కూడా సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాను 2027లో భారీ స్థాయిలో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. హీరోయిన్, మ్యూజిక్ డైరెక్టర్ తదితర వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 2007లో 'మున్నా' సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన వంశీ పైడిపల్లి , 'బృందావనం', 'ఎవడు', 'ఊపిరి', 'మహర్షి', 'వారసుడు' వంటి విజయవంతమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కేవలం కొద్దిపాటి సినిమాలే చేసినా, భారీ స్టార్లతో పనిచేసి తన మార్క్ చూపించారు. ఇక ప్రస్తుతం సల్మాన్ ఖాన్ 'మాతృభూమి' ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. ఆ సినిమా పూర్తయ్యాక పూర్తిస్థాయిలో ఈ ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టనున్నారు. టాలీవుడ్ మేకింగ్ స్టైల్‌లో సల్మాన్‌ను ఎలా ప్రెజెంట్ చేస్తారో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# 4000 కోట్లతో సినిమా.. ఎందుకింత లేట్?



భారతీయ సినీ చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా దాదాపు 4000 కోట్ల భారీ బడ్జెట్‌తో 'రామాయణం' సినిమా తెరకెక్కుతోంది. హాలీవుడ్ మీడియాలో కూడా ఈ ప్రాజెక్ట్ గురించి కథనాలు వచ్చేలా గట్టిగానే ప్లాన్ చేశారు. నితేష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. అయితే శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఏదైనా గ్లింప్స్ వస్తుందని ఆశించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. కానీ మేకర్స్ మాత్రం ఏప్రిల్ 2న హనుమాన్ జయంతి రోజున 'రామ' గ్లింప్స్ విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ నిర్ణయంపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీరామనవమి పండుగ రోజే అసలు సిసలైన ప్రమోషన్ మొదలుపెట్టాల్సింది పోయి, గ్యాప్ తీసుకోవడం ఏంటని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. మార్కెటింగ్ పరంగా ఇది సరైన ప్లాన్ కాదని ట్రేడ్ వర్గాల్లో కూడా చర్చ జరుగుతోంది. శ్రీరామనవమికి ఉన్నంత క్రేజ్ ఆ రోజున సినిమా అప్‌డేట్‌కు లభిస్తుందా అన్నది సందేహమే. ఒక పక్కా ప్లానింగ్ తో వెళ్లాల్సిన ఇంతటి భారీ బడ్జెట్ సినిమాకు ఇలాంటి చిన్న చిన్న పొరపాట్లు ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. ప్రమోషన్స్ విషయంలో మేకర్స్ ఎంచుకున్న ఈ కొత్త రూట్ ఎంతవరకు వర్కవుట్ అవుతుందో చూడాలి. ఈ సినిమాలో రాకింగ్ స్టార్ యష్ రావణుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా నటిస్తుండటం ప్రాజెక్ట్ కు వెయిట్ పెంచింది. విజువల్ ఎఫెక్ట్స్ కోసం ఆస్కార్ గెలుచుకున్న సంస్థలు పనిచేస్తున్నాయి. రెండు భాగాలుగా రాబోతున్న ఈ చిత్రం 2026, 2027 దీపావళి ఫెస్టివల్స్ లో విడుదల కానుంది. టెక్నికల్ గా సినిమా ఎంత స్ట్రాంగ్ గా ఉన్నా, ఆడియన్స్ కు చేరువ కావడంలో మార్కెటింగ్ స్ట్రాటజీ కూడా అంతే ముఖ్యం. టీమ్ ఇప్పుడు హనుమాన్ జయంతి రోజున రాబోయే గ్లింప్స్ ద్వారా ఈ విమర్శలన్నింటికీ సమాధానం చెప్పాలని చూస్తోంది. ఏప్రిల్ 2న రాబోయే ఆ గ్లింప్స్ లో రణబీర్ కపూర్ రాముడి లుక్ ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఇంట్రెస్టింగ్ గా మారింది. ఒకవేళ ఆ విజువల్స్ గనుక ప్రేక్షకులను మెప్పిస్తే ఇప్పుడు జరుగుతున్న నెగిటివ్ చర్చ మొత్తం ఆగిపోయే ఛాన్స్ ఉంది. దైవత్వంతో కూడిన ఒక గొప్ప కథను ఇంత భారీ ఖర్చుతో తీస్తున్నప్పుడు చిన్న పొరపాట్లు కూడా పెద్దగా కనిపిస్తాయి. హనుమాన్ జయంతి నాడు రాముడి విశ్వరూపాన్ని మేకర్స్ ఎలా చూపిస్తారో వేచి చూడాల్సిందే.

# కరుప్పుపై భారీ హైప్..



సూర్య నటించిన కరుప్పు సినిమా రిలీజ్ కు రెడీ అవుతున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్ట్ చుట్టూ ఆసక్తికరమైన చర్చలు నడుస్తున్నాయి. ముఖ్యంగా ఇది సూర్య కెరీర్‌లో ఒక కీలక మలుపుగా మారుతుందా అనే ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో ఎక్కువగా వినిపిస్తోంది. గత కొన్ని సినిమాలుగా ఆయన చేసిన ప్రయోగాలు విమర్శకుల ప్రశంసలు పొందినా, ఫ్యాన్స్ కోరుకునే సూర్య మాత్రం కనిపించలేదనే భావన ఉంది. ఈ నేపథ్యంలో కరుప్పు ఆ లోటును తీర్చగలదా అన్నది ఇప్పుడు ప్రధాన చర్చాంశంగా మారింది. ప్రస్తుతం తమిళ సినీ పరిశ్రమలో హీరోలను ఎక్కువగా రౌడీలు లేదా పోలీసులుగా చూపించే ట్రెండ్ పెరిగిందని, దీంతో పాత్రల్లో సహజత్వం, వైవిధ్యం తగ్గిపోయిందని బాలాజీ అభిప్రాయపడుతున్నారు. కరుప్పు ద్వారా సాధారణ మనుషుల కథలను, రోజువారీ జీవితానికి దగ్గరగా ఉండే పాత్రలను తెరపైకి తీసుకురావడానికి బాలాజీ ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే, సినిమా ప్రమోషన్స్ మాత్రం మరింత పెద్ద చర్చకు దారితీస్తున్నాయి. ఈ సినిమా రిలీజ్ కు ముందే భారీ స్థాయిలో హైప్ క్రియేట్ అవుతోంది. ఇంటర్వ్యూలు, ఈవెంట్లు, స్టేట్మెంట్స్ ఇవన్నీ కరుప్పు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. కానీ ఇదే అంశం ఇప్పుడు రిస్క్‌గా మారే అవకాశం కూడా ఉంది. అంచనాలు ఎక్కువైపోయి, తర్వాత సినిమాలోని కంటెంట్ వాటిని అందుకోలేకపోతే నెగటివ్ టాక్ వేగంగా వ్యాపించే ప్రమాదం ఉంది. అందుకే కొందరు విశ్లేషకులు ప్రమోషన్స్‌లో కొంత నియంత్రణ అవసరమని సూచిస్తున్నారు. గత సినిమాల కంటే 15 రెట్లు బడ్జెట్ ఎక్కువ ఇక బడ్జెట్ పరంగా చూస్తే, కరుప్పు ఓ భారీ ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. తన గత సినిమాతో పోలిస్తే దాదాపు 15 రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టారని ఆర్జే బాలాజీ వెల్లడించారు. ఇది సినిమా స్కేల్, ప్రొడక్షన్ వాల్యూస్ ఎంత పెద్దగా ఉన్నాయో చూపిస్తోంది. అయితే అదే సమయంలో ఇది ఒక పెద్ద రిస్క్ కూడా. భారీ పెట్టుబడిని రికవర్ చేయాలంటే సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోవాల్సి ఉంటుంది. మే 14న కరుప్పు రిలీజ్ ఫ్యాన్స్ పరంగా చూస్తే, కరుప్పుపై ఎక్స్‌పెక్టేషన్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో సూర్యకు మళ్లీ పాత ఇమేజ్ వస్తుందని, ఈ సినిమా ఆయనకు స్ట్రాంగ్ కంబ్యాక్ అవుతుందని భావిస్తున్నారు. చాలా కాలంగా మిస్సైన సూర్యను తిరిగి చూడాలనే కోరిక అభిమానుల్లో ఉంది. ఆ ఎమోషన్ ఈ సినిమాకు పెద్ద ప్లస్‌గా మారే అవకాశం ఉంది. మరి మే 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# బాలీవుడ్ ఎంట్రీతో శ్రీలీలకి బ్రేక్ దొరుకుతుందా?



టాలీవుడ్ సెన్సేషనల్ బ్యూటీ శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో ఒక గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. 'పెళ్ళి సందడి', 'ధమాకా' వంటి సినిమాలతో టాలీవుడ్‌లో తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్న ఈ భామకు, ఇటీవల వరుస పరాజయాలు పెద్ద దెబ్బ తీశాయి. తాజాగా విడుదలైన 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించకపోవడంతో శ్రీలీల ఆశలన్నీ అడియాశలయ్యాయి. ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా వెలిగిన ఈమె చేతిలో ప్రస్తుతం ఒక్క క్రేజీ తెలుగు ప్రాజెక్ట్ కూడా లేకపోవడం గమనార్హం. అందుకే ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ తన దృష్టిని బాలీవుడ్ వైపు మళ్లించింది. కానీ, కథల ఎంపికలో జరిగిన పొరపాట్లు ఆమెను ఇబ్బందుల్లోకి నెట్టాయి. 'ఆదికేశవ', 'స్కంద', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి సినిమాలు వరుసగా ఫ్లాప్ అవ్వడం శ్రీలీల మార్కెట్‌ను దెబ్బతీసింది. తాజాగా వచ్చిన పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా ఫెయిల్ అవ్వడంతో టాలీవుడ్ మేకర్స్ ఈమె వైపు చూడటానికి కాస్త ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగులో అవకాశాలు తగ్గుతున్న క్రమంలో శ్రీలీల ఇప్పుడు బాలీవుడ్ ఎంట్రీతో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. బాలీవుడ్ యంగ్ స్టార్ కార్తీక్ ఆర్యన్ సరసన ఒక భారీ ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం దక్కించుకుంది. హిందీ మార్కెట్ లో ఈ సినిమా కనుక క్లిక్ అయితే, శ్రీలీల రేంజ్ మళ్ళీ మారిపోవడం ఖాయం. గ్లామర్ పరంగా, డ్యాన్స్ పరంగా బాలీవుడ్ ప్రేక్షకులను ఆకట్టుకోవడం శ్రీలీలకు పెద్ద కష్టమేమీ కాదు. ఇక మరి ఈ బాలీవుడ్ బ్రేక్ ఆమె కెరీర్‌ను మళ్ళీ ట్రాక్ లోకి ఎక్కిస్తుందో లేదో వేచి చూడాలి. వెర్సటైల్ యాక్టర్ ధనుష్‌తో కలిసి ఒక సినిమాలో నటిస్తున్నట్లు సమాచారం. ధనుష్ వంటి స్టార్ హీరో పక్కన ఛాన్స్ రావడం శ్రీలీలకు దొరికిన గోల్డెన్ ఆఫర్ అని చెప్పాలి. తమిళ్ మార్కెట్ లో కూడా తన సత్తా చాటితే, సౌత్ ఇండియా మొత్తం మళ్ళీ ఈమె జపం చేయడం ఖాయం. ఇక ప్రస్తుతం తన ఫోకస్ మొత్తం టాలీవుడ్ బయటే పెట్టిన ఈ భామ, ఇతర భాషల్లో సక్సెస్ సాధించి మళ్ళీ తెలుగులో గ్రాండ్ కమ్‌బ్యాక్ ఇవ్వాలని ప్లాన్ చేస్తోంది. కమ్‌బ్యాక్ కోసం పోరాటం: సినిమా ఇండస్ట్రీలో హిట్లు, ఫ్లాపులు సహజం. ఒకప్పుడు టాప్ లో ఉన్న హీరోయిన్లు కూడా ఇలాంటి కష్టకాలాన్ని చూసినవారే. శ్రీలీలకు ఉన్న టాలెంట్, డ్యాన్సింగ్ స్కిల్స్ మరే హీరోయిన్‌కు లేవనే చెప్పాలి. కేవలం ఒక సాలిడ్ హిట్ పడితే చాలు, మళ్ళీ శ్రీలీల డేట్స్ కోసం నిర్మాతలు క్యూ కడతారు. బాలీవుడ్ మరియు కోలీవుడ్ ప్రాజెక్టులు ఆమెకు ఆ ఊపును ఇస్తాయని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. ఇక మరి శ్రీలీల తన సెకండ్ ఇన్నింగ్స్‌ను ఎంత పవర్‌ఫుల్‌గా స్టార్ట్ చేస్తుందో రాబోయే రోజుల్లో చూడాలి!

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com